

తెలంగాణ విమోచన అమృత మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న సైనికులు

## తెలంగాణ విమోచన వేడుకల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి అమిత్‌షా

కంటోన్మెంట్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: తెలంగాణ విమోచన అమృత మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా పరేడ్ గ్రౌండ్‌లో ఉదయం 9 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అమర వీరుల స్థూపానికి పుష్పగుచ్ఛాలతో నివాళులర్పించారు. అనంతరం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాకు సైనిక బృందాలు, సాంప్రదాయ బద్ధంగా కేంద్ర హోంశాఖ మంత్రికి అమిత్‌షాకు వివిధ రకాల కళా బృందాలతో సైనికులు అభివాదం తెలిపారు.

హైదరాబాద్ వార్త



# గణేశ్.. జోష్

**ఆధ్యాత్మికతను సంతరించుకున్న భాగ్యనగరం**

**నవరాత్రి ఉత్సవాలకు మండపాలు సిద్ధం**

**కొలువుదీరనున్న వైవిధ్యభరితమైన ప్రతిమలు**

**వినాయక విగ్రహాలు, పూలు, పూజా సామగ్రి**

**కొనుగోళ్లతో కళకళలాడుతున్న మార్కెట్లు**



హైదరాబాద్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త భక్తకోటి ఇష్టదైవం బొజ్జ గణపయ్య మరికొద్ది గంటల్లో కొలువుదీరేందుకు సిద్ధమయ్యాడు. సోమవారం నుంచి ప్రారంభం కానున్న నవరాత్రి ఉత్సవాల కోసం నగరం శోభాయమానమైంది. వినాయక చవితి వేడుకలకు మండపాలు అందంగా ముస్తాబవుతున్నాయి. మహానగరం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. మరోవైపు వినాయక విగ్రహాలు, పూలు, పండ్లు, పూజా సామాగ్రి తదితర వస్తువుల కొనుగోళ్లతో మార్కెట్లు కళకళలాడుతున్నాయి. ప్రధాన రహదారులకు ఇరువైపులా అమ్మకాలతో సందడి నెలకొంది. పర్యావరణహిత మట్టి ప్రతిమల పట్ల నగరవాసులు ఆసక్తి చూపుతున్నారు. హెచ్‌ఎండిఎ, జిహెచ్ఎంసి, పిసిబి లాంటి ప్రభుత్వ విభాగాలు, స్వచ్ఛంద సంస్థలు ఇప్పటికే లక్షలాది విగ్రమాలకు భక్తులకు ఉచితంగా పంపిణి చేశారు. ధూల్‌పేట్, ఉప్పల్, ఎల్‌బినగర్, నాగోల్, కూకట్‌పల్లి, మియాపూర్, నల్లకుంట శివం రోడ్డు, చిక్కడపల్లి తదితర ప్రాంతాల్లో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల అమ్మకాలు ఆదివారం ఆఖరి రోజు జోరుగా సాగాయి. విగ్రహాల తరలింపు, పూలు, పండ్లు, పూజావస్తువుల కొనుగోళ్ల కోసం జనం పెద్ద ఎత్తున రహదారులపైకి చేరడంతో నగరంలోని అనేక చోట్ల ఆదివారం ఉదయం నుంచే ట్రాఫిక్ రద్దీ నెలకొంది.

**ప్రత్యేక ఆకర్షణగా వైవిధ్యమూర్తులు..** వైవిధ్యభరితమైన విగ్రహమూర్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ స్ఫూర్తిని ప్రతిబింబించే విగ్రహాలు, మహాభారత్ వినాయకుడు, అర్ధనారీశ్వరుడి సమక్షంలో కొలువైన బొజ్జ గణపయ్య, అంగరక్షకులు, సేవకుల సమక్షంలో మందిరంలో కొలువైన దేవదేవుడు, శివపార్వతులతో కలిసి ఉన్న బొజ్జ గణపయ్య, వీరహనుమాన్ భుజాలెక్కిన గణేషుడు, షిర్డీ సాయిబాబా ఆకృతిలో, ముంబై గణేశుడిగా..ఇలా అనేక రకాల రూపాల్లో కొలువైన వినాయకుడు నవరాత్రి ఉత్సవాలకు సిద్ధంగా ఉన్నాడు. బహుముఖ వినాయకుడు మరో ప్రత్యేక ఆకర్షణ, భక్తుల మదిని దోచే వివిధ రకాల భంగిమలు, ఆకృతులతో చక్కటి రంగులతో అద్భుతంగా తీర్చిదిద్దిన విగ్రహాలు ఇప్పటికే మండపాలకు చేరుకున్నాయి. గ్రేటర్ పరిధిలో సుమారు 35వేలకు పైగా మండపాల్లో నవరాత్రి వేడుకలు జరగనున్నాయి.

**సందడిగా మార్కెట్లు..ధరలకు రెక్కలు..** వినాయక చవితి సందర్భంగా పూజ కోసం వినియోగించే 21 రకాల పత్రి, పూలు, మామిడి ఆకులు, మారేడు, సీతాఫల కాయల అమ్మకాలతో మార్కెట్‌ల్లో సందడి నెలకొంది. పండుగ సందర్భంగా పూల ధరలు ఒక్కసారిగా పెరిగాయి. హోల్‌సేల్ మార్కెట్‌లలో బంతి పూలు కిలో రూ.70లు వరకు ఉండగా పూల దుకాణాల వద్ద కిలో రూ.150లు వరకు విక్రయించారు. ఆదివారం ఒక్క రోజే సుమారు 21 టన్నులకు పైగా బంతి పూల విక్రయాలు జరిగినట్లు మార్కెట్ వర్గాల అంచనా. చామంతి పూలు హోల్‌సేల్‌గా కిలో రూ.170లు వరకు ఉంటే రిటైల్‌గా రూ.250లు వరకు అమ్మారు. అలాగే గులాబీ, కనకాంబరాల ధరలు సైతం భారీగా పెరిగాయి. సెంట్‌గులాబీలు హోల్‌సేల్ మార్కెట్‌లో రూ.200లు కిలో చొప్పున, కనకాంబరాలు రూ.1000కి కిలో చొప్పున విక్రయించారు.

**ఖైరతాబాద్ మహాగణపతి తొలి పూజకు గవర్నర్ తమిళిసై..** ఖైరతాబాద్ మహాగణపతి ఈ ఏడాది ప్రత్యేకంగా మట్టితో 63 అడుగుల ఎత్తులో "శ్రీదశ మహావిద్యా గణపతి"గా భక్తులకు దర్శనమివ్వనున్నారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తుండడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం నిర్వహించనున్న మహాగణపతి తొలి పూజకు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌తో పాటు హారియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఖైరతాబాద్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి తదితనేలే హాజరుకానున్నారు.

# జోరుగా వినాయకుల అమ్మకాలు

**ఎన్నికలు సమీపిస్తుండడంతో గణపతుల విగ్రహాలు ఇప్పిస్తున్న లీడర్లు**

గోషామహల్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: వినాయకుని పండుగ వచ్చిందంటే చాలు యువతకు పది రోజులు పండుగే..పండుగా.. ఏకదంతుడి ప్రతిమ నచ్చిదంటే చాలు ఎంత ఖరీదైన కొనుగోలు కోసం వెనుకడుగు వేయరు..వినాయక విగ్రహాలకు తయారీ దూల్‌పేట ఒక చిరునామా మహానగరంలోని నలుమూలలో వినాయక విగ్రహాలు తయారీ చేస్తున్నప్పటికి దూల్‌పేట్ నుంచి వినాయకున్ని తీసుకువెళ్లి పూజ చేయడం యువతకు ఒక సంతోషం పీలవుతుంటారు. కాని రకరకాల వినాయక విగ్రహాలకు అదే తరహాలో ఈసారి జోరుగా అమ్మకాలు జరుగు తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ఫీవర్ కావడంతో ఆయా పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు కూడా యువజన సంఘాలు అడిగినంత చందాలు ఇస్తున్నారని జోరుగా ప్రచారం జరుగుతుంది. దీనికి తోడు మహానగరానికి అనుకుని ఉన్న జిల్లాల ప్రజా ప్రతినిధులు నెల రోజుల క్రితం దూల్‌పేట్‌కు తమ ప్రధాన అనుచరులను పంపి వినాయక విగ్రహాలకు అడ్వాన్సులు ఇచ్చారని చెప్పుకుంటున్నారు. దీంతో అంటు ఎన్నికల వేడి ఏవిధంగా ఉందో కనిపిస్తుంది. ఇటు వినాయక ఉత్సవాలు, ఇటు ఎన్నికల వేడి రెండు కలిసి రావడంతో వినాయక వి గ్రహాలకు ధరలు ఆకాశాన్నంటాయి. వివిధ రూపాలతో కూడిన విఘ్నేశ్వర్వుని ప్రతిమలను నిర్వాహకులు వాహనాలపై మండపాలకు తరలిస్తున్నారు. ఈ సారి వీధి, వీధినా వినాయక మండపాలను ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా వినాయక చవితి 18వ తేది కావడంతో కళాకారులు వినాయక ప్రతిమలకు తుద్ది మెరుగులు దిద్ది అమ్మకాలు చేస్తున్నారు. దూల్‌పేట పరిసర ప్రాంతాలైన అప్పర్‌దూల్‌పేట, లోయర్ దూల్‌పేట, రహీంపురా, శివలాల్‌నగర్, బడాబంగ్లా, జాలిహన్‌మాన్, బాలక్‌దాస్‌మ ర్, జుమ్మెరాత్‌బజార్, ఠక్కెర్‌వాడి, గంగాబౌలి, గండిహన్ మాన్, మంగళ్‌హాట్ తదితర ప్రాంతాలలో విగ్రహాల అమ్మకాల జోరు కొనసాగుతుంది. కాగా ఫీట్ చిన్న వినాయకుడి ప్రతిమ 500 రూపాలయ నుంచి 1000 రూపాయల వరకు అమ్మకాలు చేస్తున్నారు. అదే విధంగా 12ఫీట్ల విగ్రహానికి 25వేలు, 25ఫీట్ల విగ్రహానికి 75వేలు, 30ఫీట్ల విగ్రహానికి లక్ష20వేల రూపాయల నుంచి మొదలుకుని రెండులక్షల వరకు అమ్మకాలు చేశారు. 6ఫీట్ల విగ్రహానికి 15వేలకు విక్రయించారు. అందులో వినాయకుని తయారీ విధానికి కూడా ధరలు నిర్ణయించినట్లు కళాకారులు తెలిపారు.

**పెరిగిన ముడిసరుకు ధరలు..** వినాయక ప్రతిమల తయారీకి వినియోగించే ముడిసరకు ధరలు అవకాశాలున్నంటాయి. గత ఏడాది ధరలతో పోలిస్తే ముడి సరుకు ధరలు వంద రెట్లు పెరిగిందని దూల్‌పేట కళాకారులు పేర్కొంటున్నారు. వి గ్రహాల తయారీకి వినియోగించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, కొబ్బరి పీచు, ఐరన్ ధరలు దాదాపుగా గత ఏడాది కంటే వందశాతం పెరిగాయని దీంతో తాము విగ్రహాల ధరలను కూడా పెంచక తప్పడంలేదని వారు పేర్కొంటున్నారు.

**జాడలేని మట్టి విగ్రహాల తయారీ..** వినాయక చవితిని పురస్కరించుకుని దూల్‌పేట ప్రాంతంలో తయారయ్యే వినాయక ప్రతిమలు దాదాపు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తోనే తయారవుతున్నాయి. మట్టి విగ్రహాల ఎక్కడో ఒక చోట కనిపిస్తున్నాయే తప్ప మరేమిలేదు. ప్రభుత్వం కాలుష్య నివారణలో భాగంగా మట్టి విగ్రహాలను తయారు చేయాలని కోరుతుండగా కళాకారులు మాత్రం వాటికి అంతగా గిరాకీ ఉండక పోవడంతో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల తయారీకి అధికంగా మొగ్గు చూపారు.

**మట్టి గణపతుల పంపిణి..** వినాయక ఉత్సవాలను పురస్కరించుకుని జిహెచ్‌ఎంసి, హెచ్‌ఎండిఏ, టిఎస్ పిసిబి వంటి ప్రభుత్వ సంస్థలు మట్టి గణపతులను ఉచితంగా పంపిణి చేస్తున్నాయిహెచ్.ఎం.డి.ఏ దాదాపు 80వేల మట్టి గణపతులు, టిఎస్‌పిసిబి 75వేలు, 150 డివిజన్లలో జిహెచ్‌ఎంసి 2వేల500 మట్టి గణపతులను ఉచితంగా పంపిణికి శ్రీకారం చుట్టారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఈమట్టిగణేష్ విగ్రహాల తయారీలో నాచురల్ కలర్స్‌ను వినియోగించారు. ప్రతి ఒకరు మట్టి గణపతులను ప్రతిష్టించి కాలుష్య నివారణకు సహకరించాలని అధికారులు కోరుతున్నారు.

# వైద్యులకు ఏబీసీలు చాలా ముఖ్యం

**గవర్నర్ తమిళసై సౌందరరాజన్**



నాట్స్ మాస్టర్ క్లాసుల నిర్వహణ కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ తమిళసై సౌందరరాజన్

బేగంపేట సెప్టెంబరు 17, ప్రభాతవార్త : ద రాయల్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఎడిన్ బరో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మొట్టమొదటి నాన్ టెక్నికల్ స్కిల్స్ కోర్సు (నాట్స్)ను తెలంగాణా గవర్నర్ తమిళసై సౌందరరాజన్ ఆదివారం సికింద్రాబాద్ లోని కిమ్స్ ఆస్పత్రిలో ప్రారంభించారు. ద రాయల్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఎడిన్ బరో ఆనేది ప్రపంచంలోనే అత్యంత పాత సర్జికల్ కాలేజి. ఇది ద అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ)తో భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని ఇక్కడ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ తమిళ సై సౌందర్ రాజన్ మాట్లాడుతూ మహిళలు భవిష్యత్ లో ముందుకు రావాలని ఆశిస్తున్నానన్నారు. డాక్టర్ రఘురామ్ బ్రెస్ట్ క్యాన్సర్ కోసం చేస్తున్న నిబద్దత ఎంతో బాగుంటుందన్నారు. దీనిపై అవగాహన కోసం తన వద్దకు వచ్చిన రఘురామ్ రాజ్‌భవన్‌ను గులాబీ రంగు లైట్లతో వెలిగించాలని కోరారని, తాను కూడా డాక్టర్ అయినందున ఆయన అభీష్టాన్ని అర్థం చేసుకుని వెంటనే ఆ పని చేసానని గవర్నర్ తెలియజేసారు. దేశంలో ఇలా గులాబీ రంగుతో అలంకరించిన ఏకైక రాజ్ భవన్ మనదే నన్నారు. ఇది కేవలం క్యాన్సర్ పై అవగాహన కోసం మాత్రమే చేసామన్నారు. నేను గతంలో రామచంద్ర మెడికల్ కాలేజీలో పనిచేసేటప్పుడు ఒక వీఐపీ చేరారని, ఆయన విషయం ఏది బయటకు పొక్కకుండా చాలా రహస్యంగా ఉంచారన్నారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ చైర్మన్ డాక్టర్ భాస్కరరావు, డాక్టర్ రఘురామ్, ఏఎస్ఐ అధ్యక్షుడు డాక్టర్ సంజయ్ జైన్ ,డాక్టర్ శివమిశ్రా, డాక్టర్ సంతోష్ జాన్ అబ్రహాం, డాక్టర్ భన్వర్ యాదవ్, 250మందికి పైగా సర్జన్లు పాల్గొన్నారు.

## వాడ వాడలా విమోచన విలీన ఉత్సవాలు

అల్వాల్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త: అల్వాల్‌లో తెలంగాణా విమోచన విలీన దినోత్సవం వాడ వాడలా ఘనంగా జరిగింది. ప్రభుత్వ కార్యాలయాలు వద్ద అధికారులు, రాజకీయ పార్టీలు పెద్ద ఎత్తును జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయం వద్ద డిసి శ్రీనివాస్ రెడ్డి మువ్వెన్నల జెండాను ఆవిష్కరించారు. గోల్నాక్ అల్వాల్ ఈ సేవా కూడలి వద్ద బిఆర్ఎస్ నేతలు విలీన దినోత్సవాన్ని నిర్వహించారు. టిజెఎస్ కార్యాలయం వద్ద పార్టీ నేత దయాకర్ జాతీయ జెండాను ఎగుర వేశారు.



చందానగర్‌లో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గాంధీ, ఉరిటి వెంకట్రావు తదితరులు

# అటు సమైక్యతా.. ఇటు విమోచనం

**బిఆర్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యతాదినం**

**విమోచన దినోత్సవం వాడవాడలా నిర్వహించిన బిజెపి**

**ఎంఐఎం ఆధ్వర్యంలో భారీ తిరంగ ర్యాలీ**

హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త: ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ రాజకీయ మరింత వేడెక్కుతుంది." సెప్టెంబర్ 17"ను తమతమ విధానంలో నిర్వహించి ప్రజల్లోకి వెళ్లేందుకు వివిధ రకాల కార్యక్రమంలో వేడిపుట్టిస్తుంది. అధికార బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ జాతీయ సమైఖ్యత దినోత్సవం పేరిట కార్యక్రమాలు నిర్వహించగా బిఆర్ఎస్ ఎంఐఎం చేతిలో కీలుబొమ్మగా మారి విమోచన దినోత్సవాన్ని కాకుండా సమైక్యతా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని కాంగ్రెస్, బిజెపిలు విమర్శిస్తున్నాయి. ఈనేపథ్యంలో బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన వేడుకలు పెద్దఎత్తున నిర్వహించారు. నాంపల్లి పబ్లిక్‌గార్డెన్స్‌లో సిఎం కెసిఆర్ జాతీయ జెండా ఎగురవేయగా ..పెరేడ్‌గ్రౌండ్‌లో నిర్వహించిన విమోచన దినోత్సవ వేడుకలకు కార్యక్రమంలో కేంద్రహోంమంత్రి అమిత్‌షా హాజరై అమరవీరులకు నివాళ్లు అర్పించారు. అలాగే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో హిమాయత్ నగర్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దుం భవన్‌లో తెలంగాణ విలీన దినోత్సవ వేడుకలను నిర్వహించారు. దీనికి సిపిఐ జాతీయ సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట్‌రెడ్డి హాజరుకాగా పార్టీ జెండాను రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఎగురవేశారు. అలాగే జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా ఎంఐఎం ఆధ్వర్యంలో తిరంగ ర్యాలీ నిర్వహించి భారీ బహిరంగసభ ఏర్పాటు చేయగా దీనికి పార్టీ ఛీప్ అసదుద్దీన్ ఓవైసి హాజరయ్యారు.

## రెడ్డి కాలేజీ సొసైటీ మాజీ అధ్యక్షుడు డాక్టర్ రఘుపతిరెడ్డి మృతి



హైదరాబాద్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త : రాజాబహుదూర్ వెంకట్రామరెడ్డి ఎడ్యుకేషన్ సొసైటీ మాజీ అధ్యక్షుడు, తిలక్‌నగర్ హాస్పిటల్ ఎండి, ప్రముఖ సంఘసేవకుడు డాక్టర్ ఎడ్ల రఘుపతిరెడ్డి కన్నుమూశారు. గండిపేటలోని పెద్దకుమారుడు దీప్తినందన్‌రెడ్డి నివాసంలో ఆదివారం తెల్లవారు జామున మూత్రవిసర్జన కోసం బాత్‌రూమ్‌కు వెళ్లిన డాక్టర్ రఘుపతిరెడ్డి ప్రమాదవ శాత్తు జారి కిందపడిపోయాడు. ఆదే సమయంలో గుండెపోటు రావడంతో అపస్మరక స్థితికి చేరుకున్నాడు. వెంటనే ఆయన కుమారుడు ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే ఆయన మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. రఘుపతిరెడ్డి భార్య రెండేళ్ల క్రితం మృతి చెందారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పెద్దకుమారుడు డాక్టర్ దీప్తినందన్‌రెడ్డి ప్రముఖ వైద్యుడు కాగా, చిన్నకుమారుడు దీపకరణ్‌రెడ్డి బిల్డర్, కుమార్తె డాక్టర్ మహంతి అమెరికాలో పేరొందిన వైద్యురాలు. డాక్టర్ రఘుపతిరెడ్డి అంత్యక్రియలు మంగళవారం స్వగ్రామంలోని చెంగిచర్లలో నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన తిలక్‌నగర్ హాస్పిటల్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పేద విద్యార్థుల చదువుకు అర్థిక సహాయం అందించారు. ఆయన మృతికి కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, హారియాణ గవర్నర్ బండారు దత్తాత్రేయ, స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, నల్లకుంట కార్పొరేటర్ ఎన్.అమృత, రెడ్డి సొసైటీ ప్రతినిధులు తదితరులు సంతాపం తెలిపినవారిలో ఉన్నారు.

# చంద్రబాబు అరెస్టు అన్యాయం

**టిడిపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నందమూరి సుహాసిని**



మధురానగర్‌లో సాగి రామకృష్ణమ రాజు కమ్యూనిటీ హాల్‌లో చంద్రబాబు నాయుడు ప్లకార్డులతో సంఘీభావం తెలుపుతున్న నందమూరి సుహాసిని

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుని ముందస్తు సమాచారం కాని ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని తేదేపా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నందమూరి సుహాసిని అన్నారు. ఐ.టీ నిపుణురాలు సుమిత ఆధ్వర్యంలో బాబుతో మీ పేరిట ఆదివారం మధురానగర్ సామాజిక భవనంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి తేదేపా నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై మద్దతు పలికారు. కార్యక్రమానికి హాజరైన నందమూరి సుహాసిని మాట్లాడుతూ 14ఏళ్ళు ముఖ్యమంత్రి పదవి చేపట్టిన చంద్రబాబునాయుడు విజన్ 2020 పేరుతో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ఈ విషయం తెలుగు రాష్ట్రాల ప్రజలకే కాకుండా భారతదేశమంతటా తెలుసని తెలిపారు. రాజకీయ విశ్లేషకులు అడుసుమిల్లి శ్రీనివాసరావు, రాజేష్ అప్పసాని మాట్లాడుతూ చంద్రబాబునాయుడు రాజకీయ రంగంలో ఒక శిఖరం లాంటి వారని తెలిపారు. అంతటి స్థాయికి ఎదిగే స్థోమత లేనందునే ఆయనపై ద్వేషంతో కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని పేర్కొన్నారు. దేశంలో ఏ సంఘటన జరిగినా ఐటీ ఉద్యోగులు అంతగా పట్టించుకోరని, ఐటీ రంగానికి తోటమాలిలా నారుపోసి నీరు పోసిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుంది కనుకే ఈరోజు అక్రమ అరెస్టుని ఖండిస్తూ దేశ విదేశాలల్లో ఐటీ ఉద్యోగులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి సంఘీభావం తెలుపుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో వైద్య నిపుణులు డా.సోమశేఖర్, భాజాపా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షులు కిలారి మనోహర్ నాయకులు అట్లూరి నాగేశ్వర్‌రావు, కళ్యాణ్ చక్రవర్తి, ఎలమంచిలి రవి, ఐటీ ఉద్యోగులు పలు కాలనీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి విశిష్టత

**నవరాత్రోత్సవాల సందర్భంగా ప్రత్యేకం**

**నేటి నుంచి తొమ్మిది రోజుల పాటు నగరానికి నవరాత్రి శోభ**



ఆర్టీసిక్రాస్‌రోడ్స్ లక్ష్మీగణపతి ఆలయంలో వెలసిన గణనాధుడు

చిక్కడపల్లి, సెప్టెంబరు 17 ప్రభాతవార్త: వినాయకుడు సకల దేవతలకి గణ నాయకుడు...ఎవరు ఏ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నా ముందుగా ఆయనను పూజించవలసిందే... ఆయన అనుగ్రహాన్ని పొందవలసినదే. సాక్షాత్తు బ్రహ్మదేవుడు సైతం తన సృష్టి రచనకి ముందు గణపతిని పూజించినట్టుగా 'రుగ్వేదం' చెబుతోంది. అలాంటి వినాయకుడి పుట్టిన రోజైన 'భాద్రపద శుద్ధ చవితి' రోజులే 'వినాయక చవితి' పండుగను జరుపుకుంటూ ఉంటారు. పూర్వం గజముఖుడనే రాక్షసుడు పరమ శివుడిని తన తపస్సుచే మెప్పించి, ఆయన తన ఉదరంలో ఉండే విధంగా వరాన్ని పొందాడు. ఈ విషయంగా పార్వతీ దేవి ఆందోళన వ్యక్తం చేయగా శ్రీ మహా విష్ణువు తరణోపాయాన్ని గురించి గురించి ఆలోచించాడు. నంది...గంగిరెద్దుగా, విష్ణువు-బ్రహ్మ గంగిరెద్దును ఆడించి వారిగా ఆ రాక్షసుడి నివాస ప్రాంతానికి చేరుకున్నాడు. గజముఖుడి ఎదుట గంగిరెద్దును చిత్ర విచిత్రంగా ఆడించారు. అందుకు సంతోషించిన గజముకుడు ఏం కావాలో కోరుకోమని అడిగాడు. అతని కడుపులో గల శివుడిని ప్రసాదించమని వారు కోరడంతో, వచ్చిన వారు ఎవరనేది గజముఖుడికి అర్థమైపోయింది. దాంతో తన శిరస్సు పరమ పూజనీయం కావాలనీ....తన చర్మం ధరించాలనే వరాలను కోరి గజముఖుడు, శివుడిని వారికి అప్పగించి ప్రాణాలు వదిలాడు. కైలాసంలోని పార్వతీ...శివుడి కోసం ఎదురుచూస్తూనే నలుగుపిండితో స్నానానికి సిద్ధమైంది. స్నానానికి వెళుతూ నలుగుపిండితో ఒక బాలుడిని తయారు చేసి ప్రాణం పోసి వాకిట్లో వాపలా ఉండి వెళ్లింది. అంతలో అక్కడికి వచ్చిన శివుడికి ఆ బాలుడు అడ్డుకున్నాడు. ఆగ్రహావేశాలకు లోనైన రుద్రుడు...ఆ బాలుడి శిరస్సును తన త్రిశూలంచే ఖండించారు. ఆ శబ్దానికి బయటికి వచ్చిన పార్వతీదేవి, జరిగిన ఘోరం చూసి కన్నీళ్లు పెట్టుకుంది. దాంతో శివుడు...గజముఖుడి శిరస్సును తెప్పించి ఆ బాలుడి దేహభాగానికి అతికించి ప్రాణం పోసి గజననుడు అనే నామకరణం చేశాడు. ఆ బాలకుడి శక్తి సామర్థ్యాలను పరిశీలించి గణాధిపతిని చేశాడు. అలాంటి గణజతి నడవడానికి పడుతున్న అవస్థను చూసి శివుడు శిరస్సున గల చంద్రుడునవ్వాడు. దాంతో ఆ రోజున (భాద్రపద శుద్ధ చవితి) ఎవరైతే చంద్రుడిని చూస్తారోజ...వారు నీలాపనిందలను ఎదుర్కొంటారని గణపతి శపించాడు. అంతా కలిసి వినాయకుడిని నచ్చజెప్పడంతో, ఆ రోజున తన కథ చెప్పుకుని అక్షింతలు తలపై ధరించిన వారికి ఈ శాపం వర్తించదని చెప్పాడు. ఇక పాలపాత్రలో ఆ రోజున చంద్రుడిని చూసినందుకుగాను శ్రీ కృష్ణుడంతటి వాడు కూడా నీలాపనిందలను మోయవలసి వచ్చింది. ఈ ప్రభావాన్ని గుర్తించిన దేవతలు...మానవులు ఈ రోజున వినాయకుడి ని పూజించి ఆయనకు ఇష్టమైన నైవేద్యాలను సమర్పించసాగారు. ఆ రోజు నుంచి గణ నాయకుడిగా... విద్యా, విజ్ఞాలను ప్రసాదించే ఆధినాయకుడి గా వినాయకుడు పూజలు అందుకుంటున్నాడు. తన భక్తులు తలపెట్టిన కార్యక్రమాలు నిర్విఘ్నంగా జరిగేలా అనుగ్రహిస్తున్నాడు.

**'మట్టి' మేలు తలపెట్టవోయ్-పర్యావరణ హితం-జీవజాతులకు మేలు**

వినాయక చవితి అంటే పర్యావరణం కాపాడే పండగ. సమస్త జీవరాశికి మేలు కలిగించేదని పురాణ్యాలు, వేదాలు, ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతు న్నాయి. శాస్త్రం ప్రకారం ఆచరిస్తేనే ఈ మేలు అందరికి కలుగుతుంది. లేకుండా ప్రకృతి వినాశనానికి కారణమవుతంది. ప్రకృతి పర్వదినమైన వినాయకచవితి, నేడు ఆధునిక పోకడలతో పర్యావరణ విధ్వంసాలకు దారి తీస్తోంది. వినాయక ఉత్సవాలు నేడు ఎలా జరిగాయి, నేడు ఎలా జరుగుతున్నాయి. బేరీజు వేసుకుంటే కొన్ని ఆసక్తికరమైన విషయాలు బయటకు రాకతప్పదు. ప్రస్తుతం హైదరాబాద్‌నగరంలోని హుస్సేన్‌సాగర తీరం కాలుష్యం కోరల్లో కొట్టుమిట్లాడు తోంది. పర్యావరణ నిపుణులు వివిధరూపాల్లో ప్రచారాలు నిర్వహిస్తున్నా కూడా పెద్దగా స్పందన లేకపోగా ఏ ఏటికాయేడు నిమజ్జనోత్సవానికి వచ్చే విగ్రహాల సంఖ్య మాత్రం పెరుగుతూనే ఉంది.

**ఆధునిక వినాయక వ్రత పూజ..** ప్రస్తుతం ఆకర్షణీయంగా కనిపించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రంగు రంగులు నచ్చిన కొలతు, విచిత్ర రూపాలతో తయారుచేసిన వినాయక విగ్రహాలను వాడుతున్నారు. దీంతోపాటు ప్లాస్టిక్‌తో తయారు చేసిన పాలవెల్లి వినియోగిస్తునానరు. ద్వారాలకు మామిడి ఆకులకుబదులుగా ప్లాస్టిక్ తోరణాలను కాడుతున్నారు. శాస్త్రంలో చెప్పి వ్రతాలకు బదులుగా అందుబాటులో ఉన్న వ్రతాలు, గడ్డితో పూజలు చేస్తున్నారు. మార్కెట్‌లో అందుబాటులో ఉన్న పువ్వులే వినియోగిస్తు న్నారు. మండపం, వినాయక విగ్రహం అలంకరణలకు ప్లాస్టిక్ పువ్వులను సైతం వాడుతున్నారు. పండ్లు కూడా ఆ రోజు మార్కెట్‌లో లభించేవి, ఇంట్లో వినియోగానికి ఉపయోగపడే పండ్లు వినియోగిస్తున్నారు. పూజలో గణపతి ఆసనం కోసం వేసిన పీటదగ్గర నుంచి గొడుగు వరకూ అంతా ప్లాస్టిక్, అనుబంధ ఉత్పత్తులే వాడుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు అలీ మస్కతీ



ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేసిన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు అలీ మస్కతి

చార్మినార్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీ చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు అలీ మస్కతి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. దాదాపు ఇరవై సంవత్సరాలు పాటు టిడిపిలో కొనసాగిన ప్రముఖ వ్యాపార వేత్త అలీ మస్కతి ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ వ్యవహారాల ఇంఛార్జి మాణిక్‌రావ్ ఠాక్రే, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్రం పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అలీ మస్కతికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన అలీ మస ్కతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయటానికి అన్ని విధాల కృషి చేస్తానని తెలిపారు. మాజీ మంత్రి మహ్మద్ షబ్బీర్ అలీ, మాజీ ఎంపిలు మహ్మద్ అజహరుద్దీన్, శ్రీనివాస్‌రెడ్డితో పాటు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కట్టమైసమ్మకు ప్రత్యేక పూజలు చేసిన బీజెపి నాయకులు

నేరెడ్‌మెట్ సెప్టెంబర్17 ప్రభాతవార్త: నవభారత నిర్మాత, భరతమాత ముద్దుబిడ్డ, భారతదేశ ఔనత్యాన్ని ప్రపంచ నలుమూలల చాటిన దేశ ప్రధాని నరేంద్రమోడీ పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం సఫిల్‌గూడ కట్టమైసమ్మ దేవాలయంలో బీజెపి ఓబిసి తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి. సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు చేసారు.

## త్వరలో వైశ్య యూత్ ఫోర్సు ఆవిర్భావ సభ

**వైశ్య వికాస వేదిక వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ కాచం సత్యనారాయణ గుప్త**



ఆవిష్కరిస్తున్న వైశ్య వికాస వేదిక వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ కాచం సత్యనారాయణ గుప్త

హైదరాబాద్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త: వైశ్యజాతి వైభవాన్ని పునరుద్దరించడంలో, ఉన్నత శిఖరాలకు చేర్చడంలో యువత పాత్ర కీలకమని వైశ్య వికాస వేదిక వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ కాచం సత్యనారాయణ గుప్త అన్నారు. ఆదివారం కాచిగూడలోని వైశ్య హాస్టల్‌లో వైశ్య యూత్‌ఫోర్స్ లోగోను ఆవిష్కరించే కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన కాచం సత్యనారాయణ గుప్త మాట్లాడుతూ వైశ్య యువతను బలోపేతం చేయడంతో పాటు వారి భవిష్యత్తుకు దిశానిర్దేశం చేయడమే వైశ్యయూత్ ఫోర్సు లక్ష్యమన్నారు. కార్యక్రమంలో నేలంటి మధు, కాచం సాయి, సముద్రాల నిఖిల్, దివ్వెల వెంకటేశ్వర్లు, కాచం అభిషేక్, తేలుకుంట వైష్ణవి, బున్న నవ్యశ్రీ, చీకటిమల్ల రవళిక, బండారు భార్గవి, వాసా నిఖిల్, భార్గవ్, సాయి వినీత్, సంతోష్, సాయికిరణ్, సుశీల్, శశాంక్ తదితరులు పాల్గొన్నారు.



స్వామి రామానందతీర్థలో తెలంగాణా విమోచన దినోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్సీ వాణీదేవి

## జాతీయ జెండాను ఎగురవేసిన ఎమ్మెల్సీ వాణీదేవి

బేగంపేట సెప్టెంబరు 17, ప్రభాతవార్త : బేగంపేట బ్రాహ్మణవాడీ లైన్ నెంబరు 9లోని స్వామి రామానందతీర్థ మెమోరియల్ కమిటీ భవనంలో ఆదివారం తెలంగాణా విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఆర్టీఎంసీ ఇంచార్జి, సెక్రటరీ, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి పాల్గొని భారత త్రివర్ణపతాకాన్ని ఎగురవేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల కృషి వల్ల తెలంగాణాకు విముక్తి లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వాసుకి, ఇంచార్జి అరుణ, సోలార్ స్కిల్ డెవలప్‌మెంట్ డైరక్టర్ శేఖర్ మారంరాజు, విధ్యార్థులు వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## వైభవంగా మోక్షగుండం విశ్వేశ్వర్య 163వ జయంతి



పురస్కారగ్రహీతలతో డా. వకుళాభరణం, దైవజ్ఞశర్మ, మల్లికార్జునరావు

రవీంద్రభారతి, సెప్టెంబరు 17 ప్రభాతవార్త : ఎక్కడైనా ఆనకట్టలను చూస్తే ముందుగా గుర్తుకొచ్చేది మోక్షగుండం విశ్వేశ్వరయ్య, ఆయన నిపుణత అంకితభావానికి తార్కాణంగా నిలుస్తారని, ఇలా సర్వమానవ కళ్యాణం, సమసమాజ నిర్మాణం కోసం పాటుపడిన వారిని లోకం ఎప్పటికీ మరిచిపోదని, అలాంటి మహానుభావుల్లో విశ్వేశ్వరయ్య ఒకరని తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు అన్నారు. ఆయన బాటలోనే, ఆదర్శానికి అనుగుణంగా సేవలందిస్తున్న ప్రముఖ ఇంజనీర్లను ఆయన స్మారక పురస్కారంతో సత్కరించుకోవడం హర్షదాయకమని అన్నారు. మెగాసిటీ నవకళావేదిక ఆధ్వర్యంలో భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య 163వ జయంతిని పురస్కరించుకొని రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ఇంజనీరింగ్ రంగంలో దేశంలో విశేష సేవలందించిన ప్రముఖ ఇంజనీర్లకు విశ్వేశ్వర్య స్మారక పురస్కారాల ప్రదానోత్సవం వైభవంగా జరిగింది.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



విశ్వకర్మ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు బంగారు మల్లేష్ చారి, వెంకటేష్ చారి తదితరులు

నేరేడ్‌మెట్ సెప్టెంబర్17 ప్రభాతవార్త: బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు బంగారు మల్లేష్ చారి ఆధ్వర్యంలో విశ్వకర్మ సంఘం సభ్యులతో కలసి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి.సి సంక్షేమ శాఖ ద్వారా చేతి కుల వృత్తుల వారికి రూ. 1లక్ష ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి కంసనాబాద్ వెంకటేష్‌చారి, బాచుపల్లి రమేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## జెండా ఆవిష్కరణ



కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందితకు ఆహ్వానపత్రికను అందజేస్తున్న ఉద్యమ నేతలు తెలంగాణ జాతీయ సమైఖ్యత వేడుకల్లో పాల్గొన్న లాస్య నందిత

కంటోన్మెంట్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: తెలంగాణ జాతీయ సమైఖ్యత దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆదివారం కంటోన్మెంట్‌లోని పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పనస సంతోష్, సదానంద్ గౌడ్, నర్సింహా ముదిరాజ్, నారాయణ, ఎస్.రాము పాల్గొన్నారు.



పాతబస్తీ గౌలిపురలో ఆదివారం
తెలంగాణ విమోచన దినోత్సవం లో పాల్గొన్న ఆర్ఎస్ఎస్ అలె.శామ్ కుమార్, బిజెపి నాయకులు

## మట్టి గణపతులతో పర్యావరణాన్ని కాపాడాలి



ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న గుర్రం పవన్‌కుమార్ గౌడ్

సికింద్రాబాద్.. పర్యావరణాన్ని కాపాడడం కోసం ప్రతిఒక్కరు మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలని బీఆర్ ఎస్ పద్మారావునగర్ ఇంచార్జి గుర్రం పవన్‌కుమార్ గౌడ్ కోరారు. పద్మారావునగర్ పార్కువద్ద మట్టి విగ్రహాలను ఉచితం గా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పర్యావరణానికి హాని కలిగించే రసాయనాలతో కూడిన రంగులతో కూడిన వినాయక విగ్రహాలను ఉపయోగించడం వల్ల అనేక నష్టాలు కలుగుతాయన్నారు. దీంతో పాటు ఎంతో ఖరీదుతో కూడకున్నవన్నారు. మట్టి వినాయకులను ఉపయో గించడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏసూరి మహేష్, ఎల్. వెంకటేషన్ రాజు, రమణ, శ్రీకాంత్, అంబులెన్స్ సురేష్, కౌసల్య, దుర్గా, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కార్వాన్‌లో ఉచితంగా మట్టి గణపతుల పంపిణీ

మెహిదీపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : పర్యా వరణ పరిరక్షణకు మట్టి గణపతులు ఎంతో మేలని తెలం గాణ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ అన్నారు. కార్వాన్ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు అంబటి సంతోష్ ఆధ్వర్యంలో ఆదివారం కార్వాన్ మార్కెండయభవన్, దర్బార్ మైసమ్మ దేవాలయం, శారదా నగర్‌లలోని భక్తులకు ఉచితంగా మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. నేడు అన్నివిదాలుగా పర్యావరణం కలుషితం అవుతుండడం బాధకలిగించే విషయమన్నారు. కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం రాష్ట్ర కోశాధికారి ముదిగొండ నర్సింగ్ రావు, పద్మశాలి యువజన సంఘం ఉపాధ్యక్షులు గంజి రఘునాథ్, మార్కెండ భవన్ ప్రధాన కార్యదర్శి సుప్పాల హరిదాస్, కార్వాన్ పద్మశాలి మహిళా సంఘం అధ్యక్షురాలు ఆటిపాముల మంజుల, విద్యారాజు, దాసరి మధు, వరుణ్, కల్పన, విజయ్ కుమార్‌లు పాల్గొన్నారు.

## మూడోసారి కెసిఆర్ సిఎంగా ప్రమాణ స్వీకారం చేస్తారు



జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎడ్ల సుధాకర్‌రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త: జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరిం చుకుని అంబర్‌పేట నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జ్ ఎడ్ల సుధాకర్‌రెడ్డి ఆదివారం చే నెంబరు రోడ్డు లోగల పార్టీ కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ నైజాం నవాబు రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్యంలోకి ఎదిగిన సందర్భంగా సిఎం కెసిఆర్ బంగారు తెలంగాణ దిశగా సంక్షేమ పథకాలతో ముందుకు వెళుతున్నారని తెలిపారు. రాబోమే ఎన్నికల్లో బిఆర్ఎస్ బంపర్ మేజార్టితో విజయం సాధిస్తుందని కెసిఆర్ మూడవ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారని ధీమా చేశార ు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు జీవన్‌గౌడ్, బివి రమణ, మహిళా నాయకురాలు విజితరెడ్డి, ఎం.జనార్ధన్, శంకర్‌గంగపుత్ర, రాహుల్, బాబాగౌస్ తదితరులు పాల్గొన్నారు.

## ఖర్గే ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన టీ-హోప్ ఛైర్మన్ ఉపేందర్‌రెడ్డి

ఫిల్మ్‌నగర్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, టిపిసిసి అధ్యక్షులు రేవంతర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ ఛైర్మన్, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కె. ఉపేందర్‌రెడ్డిని కండువా కప్పి ఆదివారం కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఏఐసిసి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మాణిక్‌రావు ఠాక్రే, మాజీ ఎంపి అజారుద్దీన్ సమక్షంలో టి హోప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఛైర్మన్ కె. ఉపేందర్‌రెడ్డి బంజారహిల్స్‌లోని తాజ్ కృష్ణ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో ఉపేందర్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షులు అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రులు షబ్బీర్ అలీ, దుద్దిల శ్రీధర్ బాబు, అజారుద్దీన్ కుమారుడు అసద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గ నాయకులు కిరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్లపై కెసిఆర్‌ది మోసపూరిత ప్రకటన

బిసి సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ



పెరియార్ రామస్వామి చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న ఎర్ర సత్యనారాయణ, గుజ్జకృష్ణ, తదితరులు

హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త: బిసి, బహుజన వ్యతిరేకి అయిన సిఎం కెసిఆర్ బిసి రిజర్వేషన్లపై చేసిని మోసపూరిత ప్రకటన అని అది ఎన్నికల కోసమే నని బిసి సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ అన్నారు. ఈమేరకు ఆదివారం పెరియార్ రామస్వామి జయంతి సందర్భంగా విద్యానగర్‌లోని బిసిభవన్‌లోని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రామస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కెసిఆర్ మళ్ళీ బిసి రిజర్వేషన్లు, మహిళా రిజర్వేషన్ల అంశాన్ని లేవనెత్తి ఓట్లుపొందే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గత తొమ్మిదేళ్ల క్రితం అసెంబ్లీలో రిజర్వేషన్లపై తీర్మాణం చేసి ఇప్పటివరకు దాని అమలుకు ఎలాంటి ప్రయత్నం చేయలేదన్నారు. యాభైశాతం బిసి రిజర్వేషన్లపై చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో 27సంవత్సరాలుగా అమలులో ఉన్న 33శాతం రిజర్వేషన్లను 18 శాతం ఎందుకు కుదించారని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నీలం వెంకటేష్, దీపక్, రాజేందర్, పి.సుధాకర్, శివ, రాకేష్ పాల్గొన్నారు.

## అత్యవసర వైద్యం కోసం రూ.2.50లక్షల చెక్కు పంపిణీ



మణికొండ చిత్రపురి కాలనీకి చెందిన రత్నకుమారి అత్యవసర వైద్య ఖర్చుల కోసం రూ.2.50.లక్షల ఎల్ఓసి చెక్కును ఇస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని చిత్రపురి కాలనీకి చెందిన రత్న కుమారి తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఆమెకు అత్యవసర వైద్య ఖర్చుల కోసం సీఎంఆర్ పతకం కింద ఆదుకోవాలని బంధుగణం, మణికొండ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, కౌన్సిలర్ వసంత్ కుమార్ చౌహాన్‌లు ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను కోరారు. దీంతో ఎమ్మెల్యే రూ.2.50.లక్షల ఎల్ఓసి చెక్కును రత్నకుమారి బంధువులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అత్యవసర సమయంలో మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు సీఎం కేసీఆర్ ప్రత్యేక నిధులు ఇస్తున్నారన్నారు. పేదల ప్రాణాలను రక్షించేందుకు ఎంత ఖర్చులైన వెరవకుండా ఖర్చు చేస్తుండడం వల్లనే చాలా మంది కార్పోరేట్ ఆసుపత్రుల్లో నాణ్యమైన చికిత్స చేయించుకొని బాగవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షులు బుద్దోలు శ్రీరాములు, సీనియర్ నేత జయరాజ్ పాల్గొన్నారు.

## తెలుగుతల్లికి నివాళులర్పించిన మర్రి రాజశేఖర్ రెడ్డి



కంటోన్మెంట్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: జాతీయ సమైఖ్యత దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆదివారం బోయిన్‌పల్లిలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి, తెలంగాణ ఉద్యమ కారులు ప్రవీణ్‌యాదవ్, సురేశ్, బిఆర్ఎస్ నేతలు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, పాండు యాదవ్, ముప్పిడి మధుకర్, పి.శ్యామ్ కుమార్, ప్రభుగుప్త, రౌతు రాజయ్య, సురేశ్, సుషాంత్, నర్సింగ్ రావ్, పరశరాములు తెలుగుతల్లికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## చిక్కడపల్లిలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

చిక్కడపల్లి, సెప్టెంబరు 17 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవ వేడుకలను బిజెవైఎం పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు, మహబూబ్ నగర్ జిల్లా బిజెపి ఇంచార్జ్ గుండగౌని భరత్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. నిజామ్ రజాకారుల దోపిడీ అరాచకాల నుంచి తెలంగాణ ప్రజలను విముక్తి చేసిన అమరవీరులను స్మరించుకోవాల్సిన అవసరంఉందని భరత్‌గౌడ్ అన్నారు. ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడానికి బిఆర్ఎస్ ప్రభుత్వానికి దమ్ము, ధైర్యం లేదని అన్నారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించి అమరవీరులకు నివాళులు అర్పించిన అనంతరం ప్రసంగించారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేతలు కిరణ్‌కుమార్, గోపి, భరత్‌భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలి

విశ్రాంత జస్టిస్ నేరెళ్ళ మల్యాద్రి



వెబ్‌సైట్‌ను ఆవిష్కరిస్తున్న జస్టిస్ మల్యాద్రి, నాగబాల, శ్రీనివాస్, దైవజ్ఞశర్మ

నాంపల్లి, సెప్టెంబరు 17 ప్రభాతవార్త : ప్రపంచం లోకెల్లా అత్యంత ప్రాచీన, ప్రాముఖ్యతను సంతరించుకున్న భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, కళలను భావితరాలకు అందించాల్సిన అవసరముందని, అందుకనుగుణంగా స్వరభారతి సంస్థ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో సర్వభారతి ఫౌండేషన్ సంగీత సంస్కృతి ఆన్‌లైన్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ పరీక్షల వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యు డబ్ల్యు.స్వరభారతి.కాంను ప్రారంభించడం శ్లాఘనీయమని జస్టిస్ మల్యాద్రి అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన వెబ్‌సైట్‌ను నాగబాల సురేష్‌కుమార్, సంగీత విద్వాన్ విష్ణుభట్ల రామకృష్ణ, సంస్థ అధ్యక్షుడు గడ్డెపల్లి శ్రీనివాస్, సరస్వతి ఉపాసకుడు దైవజ్ఞశర్మ తదితరులతో కలిసి లాంఛనంగా ఆవిష్కరించి దీని ద్వారా ప్రపంచంలోని ఏ విద్యార్థి అయినా పరీక్ష రాసి సర్టిఫికెట్ పొందవచ్చునన్నారు.

## 2కోట్లతో సిఎస్ఆర్ నిధులతో పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు



నూతనంగా నిర్మించిన పాఠశాల వద్ద విఎస్‌టి, హైదరాబాద్ టైటాన్స్‌రౌండ్‌టేబుల్ ప్రతినిధులు

హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త: రౌండ్‌టేబుల్ ఆఫ్ ఇండియా స్థానిక విభాగం హైదరాబాద్ టైటాన్స్ రౌండ్‌టేబుల్ ఛారిటబుల్ ట్రస్ట్, హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న విఎస్‌టి ఇండస్ట్రీస్ 2కోట్లతో సిఎస్ఆర్ నిధులతో నగర శివార్లలోని తూప్రాన్, బ్రాహ్మణపల్లిలో కొత్తగా పాఠశాలభవన నిర్మాణం, తరగతు లు పునరుద్ధరణ, టాయిలెట్స్‌ల్స్ నిర్మాణం, ఆధునిక సౌకర్యాలను ప్రారంభించినట్లు రౌండ్‌టేబుల్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు వెల్లడించారు. ఈమేరకు ఆదిఆవారం ఒ్రపకటన విడుదల చేశారు. విఎస్‌టి ఎండీ ఈదిత్యాదేబ్‌గుప్త, ఛీఫ్ ఫైనాన్షిపల్ ఆఫీసర్ అనీష్‌గుప్త, అమిత్ అరోరా ఛీఫ్ హ్యూమన్ రిసోర్స్ ఆఫీసర్ రౌండ్ టేబుల్ ఇండియా ప్రతినిధులు కృష్ణ, సుధీర్ డోగిపర్తి, విక్రాంత్ హనుమంతు, అంకిత్‌సేథిలతో కలిసి ప్రారంభించినట్లు తెలిపారు. దీంతో వచ్చే 25ఏళ్లలో 7500మంది విద్యార్థుల జీవితాలపై ప్రభావితం చేయనుందన్నారు. విద్యకు పెట్టబడి అంటే మనభవిష్యత్‌కు పెట్టుబడి దీంతో విద్యార్థులకు మంచి భవిష్యత్ సృష్టించగలమని ఆదిత్యదేవ్ అన్నట్లు వారు పేర్కొన్నారు.

## పేద మధ్య తరగతి ప్రజల కోసం మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణం : తలసాని సాయికిరణ్ యాదవ్



ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న తలసాని సాయి కిరణ్ యాదవ్

సంజీవరెడ్డి నగర్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : పేద మధ్య తరగతి ప్రజల మేలు కోసమే ప్రభుత్వం మల్లిపర్పస్ ఫంక్షన్ హాల్‌ను నిర్మిస్తున్నట్లు సనత్‌నగర్ కార్పొరేటర్ కొలన్ లక్ష్మీబాల్‌రెడ్డి, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ తలసాని సాయికిరణ్ యాదవ్‌లు అన్నారు. ఆదివారం సనత్‌నగర్‌లోని కైలాష్ నగర్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కృషితో మంజూరైన 3.30 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న మల్లిపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ ఫంక్షన్ హాల్స్‌కు లక్షల రూపాయల అద్దెలను చెల్లించలేక పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అన్ని సౌకర్యాలతో నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్‌ను అతి తక్కువ అద్దెకు ఇవ్వడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అమీర్‌పేట మాజీ కార్పోరేటర్ నామన శేషుకుమారి, కైలాష నగర్ అధ్యక్షులు భోగి బాలరాజ్, నాయకులు సురేష్‌గౌడ్, సరాఫ్ సంతోష్, ఖలీల్, రాజేష్ ముదిరాజ్, జమీర్, పుష్పలత, యూన్సీ, రుక్మిణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎఐఎంకు భయపడి విమోచన దినోత్సవం నిర్వహించని కెసిఆర్

మాధవరం కాంతారావు



సమావేశంలో పాల్గొన్న కూకట్‌పల్లి బిజెపి నాయకులు

మూసాపేట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు కూకట్‌పల్లి అసెంబ్లీ బిజెపి కార్యాలయం వద్ద ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసెంబ్లీ బిజెపి ఇంచార్జి మాధవరం కాంతారావు హాజరై జాతీయ జెండాను ఎగురవేసి విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ తెలంగాణ ప్రాంతం మాత్రం నిజాం నిరంకుశ పాలనలో కొనసాగేదనీ, నాటి కేంద్ర హోంశాఖ మంత్రి ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో సెప్టెంబర్ 17న నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణాకు విముక్తి కలిగిందన్నారు. నాటి కాంగ్రెస్ పాలనలో నిర్వహించిన విమోచన దినోత్సవాన్ని స్వరాష్ట్ర తెలంగాణ సాధించాక కెసిఆర్ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటిస్తామని ఇచ్చిన హామీని నేడు ఎంఐఎంకు భయపడి నెరవేర్చకుండా తొమ్మిదేండ్ల కాలయాపన చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. వివిధ పేర్లతో తెలంగాణ చరిత్రను కొందరు వక్రీకరిస్తూ రాజకీయాలు చేస్తున్న వారిని తెలంగాణ సమాజం క్షమించదని, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తూ ముఖ్యమంత్రికి ఆహ్వానం అందించినా హాజరు కాకపోవడం తెలంగాణపై ఆయనకున్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందని ఈ సందర్భంగా కాంతారావు వ్యాఖ్యానించారు. కూకట్‌పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు సూర్యారావు, రాజేశ్వరరావు, కుమారస్వామి, మల్లేష్, నాగరాజు, ఉదయ్ పాల్గొన్నారు.

## సాయినగర్ కస్తూరిబా మహిళా మండలి నూతన కార్యవర్గం ఎన్నిక

నేరేడ్‌మెట్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: శ్రీ సాయినగర్ కస్తూరిబా మహిళా మండలి నూతన కార్యవర్గాన్ని సాయినగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగిందని అధ్యక్ష, కార్యదర్శులు మద్దెల వెంకన్నగౌడ్, బుగ్గ ఉపేందర్‌లు పేర్కొన్నారు. కాలనీ సలహాదారుడు రంపె చంద్రమౌళి అధ్యక్షతన అధ్యక్ష పోటీకి పలువురు మహిళలు ఆసక్తి చూపించగా కమిటీ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. అధ్యక్షులుగా సింగం కళమ్మ, ప్రధాన కార్యదర్శిగా హేమలత, ఉపాధ్యక్షులుగా శ్యామల సునీత, కె. పద్మ, కోశాధికారులుగా తాడూరి సుగుణ, బండ లత, విజయశ్రీ, వరమ్మ, ప్రచార కార్యదర్శులుగా టి. సత్తమ్మ, డి. మంజుల, జ్యోతి, రాపోలు కవిత, సలహాదారులుగా కెమెడి రాములమ్మ, మెతు ఎల్లమ్మ, ఆశాబి, పుష్ప, ఇరుగదిండ్ల లక్ష్మి, ఎం. విజయ, బండ లక్ష్మిలను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గ్యారల రమేష్, రొయ్యల క్రిష్ణ, ఆకుల ప్రభాకర్, కోశాధికారి సుభాష్ గుప్తా, సహాయ కార్యదర్శి వెంకటేష్ శ్యామల, మెతుకు ధన్‌రాజ్, ప్రచార కార్యదర్శులు రొయ్యల మహేష్, సోమేష్, వంగరి శ్రీను, వెంకటేష్ గౌడ్, సత్తయ్య పాల్గొన్నారు.

## విజయభేరి సభతో ప్రత్యర్థి పార్టీలో వణుకు మొదలైంది

టిపిసిసి ఉపాధ్యక్షుడు సంగిశెట్టి జగదీశ్వర్



ర్యాలీని ప్రారంభిస్తున్న టిపిసిసి ఉపాధ్యక్షుడు సంగిశెట్టి జగదీశ్వర్

చిక్కడపల్లి సెప్టెంబరు 17 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన విజయభేరి సభలో ప్రత్యర్థి పార్టీల్లో వణుకు మొదలైందని టిపిసిసి ఉపాధ్యక్షుడు సంగిశెట్టి జగదీశ్వర్ అన్నారు. ఆదివారం ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి వివిధ ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు విజయభేరి సభకు వెళ్లే ర్యాలీని సంగిశెట్టి జగదీశ్వర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు జిఎన్.కేశవ్, అభిషేక్‌రెడ్డి, నల్లబెల్లి అంజిరెడ్డితో పాటు పెద్దసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. విజయభేరి సభ కాంగ్రెస్ పార్టీలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని, ప్రజల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం పట్ల తీవ్ర వ్యతిరేకంగా వ్యక్తమవుతోందని, ఇదేఊపుతో జరగబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.

## అంబర్‌పేటలో జాతీయ సమైక్యత వేడుకలు



జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే

హైదరాబాద్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త: జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆదివారం కాచిగూడ డివిజన్‌లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**200 మంది బిఆర్ఎస్‌లో చేరిక..**

అంబర్‌పేట నియోజకవర్గం యూత్ కాంగ్రెస్‌కు ఎన్నికైన వైస్-ప్రెసిడెంట్ పల్లె రాజు 200 మంది కార్యకర్తలతో ఆదివారం అంబర్‌పేట రఘునాథ్‌నగర్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కాచిగూడ కార్పోరేటర్ విజయ్‌కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాలేరు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సిఎం కెసిఆర్, ఎమ్మెల్యే కాలేరు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్ధార్థముదిరాజ్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హామీలను అమలు చేయకపోతే 4 నుంచి ఉద్యమం తప్పదు

ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ్మా





సదస్సులో మాట్లాడుతున్న ఎం.నర్సింహ్మా

సైఫాబాద్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:రెండోవ ఎఎన్ఎంల సమ్మెలో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను త్వరగా నెరవేర్చకపోతే అక్టోబరు 4వ తేదీ నుంచి తిరిగి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ్మా హెచ్చరించారు. గత సంవత్సర కాలంగా ఎఎన్ఎంల సమస్యలు పరిష్కారించాలని ఎఐటియుసి ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నారని, ఆ పోరాటాల్లో భాగంగా ఆగస్టు 5వ తేదీ నుంచి 15వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఎఎన్ఎంలు ఆందోళనలు నిర్వహించారని ఆయన గుర్తు చేశారు. ఆదివారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో రెండోవ ఎఎన్ఎంల రాష్ట్రస్థాయి సదస్సు జరిగింది. ఈ సదస్సుకు రాష్ట్ర అధ్యక్షురాలు బడేటి వనజ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎం.నర్సింహ్మా మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారుల నుంచి స్పందన రాలేదని, ఆగస్టు 16, 18, 25 తేదీలలో జరిగిన చర్చలు సఫలం కాలేదని, సెప్టెంబరు 1వ తేదీన జరిగిన చర్చల్లో 41 వేల రూపాయలు గ్రాస్ శాలరీతోపాటు ఈ ఒక్కసారికి 40 శాతం వెయిటేజ్ ఇవ్వాలని, ఇతర డిమాండ్లు అమలు చేయాలని కోరడం జరిగిందన్నారు. ఈ సదస్సులో యూనియన్ నాయకులు తోట రామాంజనేయులు, బి.శ్యామల, పి.రత్నకుమారి, జ్యోతి, తన్వీర్‌సుల్తానా, జే.పద్మ తదితరుల పాల్గొన్నారు.

## వైభవంగా విరాట్ విశ్వకర్మ భగవానుని యజ్ఞ మహోత్సవం



శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుని యజ్ఞ మహోత్సవంలో పాల్గొన్న చార్‌కమాన్ స్వర్ణకార యూనియన్ ప్రతినిధులు

చార్మినార్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త : పాతబస్తీ చార్‌కమాన్ భవన్‌లో ఆదివారం చార్‌కమాన్ స్వర్ణకార చారిటబుల్ ట్రస్ట్, చార్‌కమాన్ స్వర్ణకార యూనియన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుని యజ్ఞ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. యజ్ఞ మహోత్సవం అనంతరం చార్‌కమాన్ స్వర్ణకార భవనం నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ పాత బస్తీలోని పలు ప్రాంతాలు మీదుగా కొనసాగిన అనంతరం ఉప్పల్ భగవత్ పిల్లర్ నెం 808 వరకు కొనసాగింది. ఈ సందర్భంగా చార్‌కమాన్ స్వర్ణకార యూనియన్ ప్రధాన కార్యదర్శి గోల్కొండ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం పాతబస్తీలో శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుని యజ్ఞ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చార్‌కమాన్ స్వర్ణకార యూనియన్ అధ్యక్షులు బొడ్డుపల్లి రవి ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి గోల్కొండ శ్రవణ్ కుమార్, కోశాధికారి చొప్పదండి రామకృష్ణ, ఉపాధ్యక్షులు మునుగంటి సతీష్ కుమార్ పాల్గొన్నారు.

## స్థానిక పరిపాలన ద్వారానే అట్టడుగు వారికి సుపరిపాలన

రేరా గౌరవ ఛైర్మన్ డా. ఎన్.సత్యనారాయణ

నాంపల్లి, సెప్టెంబరు 17 ప్రభాతవార్త : ప్రకాశం అభివృద్ధి అధ్యయన సంస్థ ఆధ్వర్యంలో స్థానిక పరిపాలన-సుపరిపాలన అనే అంశంపై జరిగిన సదస్సుల్లో రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ రేరా గౌరవ ఛైర్మన్ డా. సత్యనారాయణ స్థానిక పరిపాలన ద్వారానే దేశంలోని అట్టడుగు వినియోగదారుడుకి సుపరిపాలన అందుతుందని అన్నారు. నిధులు, విధులు సక్రమంగా ఉంటేనే సుపరిపాలన సాధ్యమని సంస్థ ఉపాధ్యక్షుడు పి.మోహన్‌రావు అభిప్రాయపడ్డారు. సంస్థ ప్రధాన రక్షకుడు, మాజీ ఎమ్మెల్సీ, బిజెపి నేత ఎన్.రామచంద్రరావు మాట్లాడుతూ ప్రకాశం పంతులు అధికార వికేంద్రీకరణ కోసం అహర్నిశలు పాటుపడ్డారని, స్థానిక సంస్థల ద్వారానే మెరుగైన రోడ్లు, మంచినీటి సదుపాయం, నాణ్యమైన వైద్యం వంటి కీలక సదుపాయాలు కలుగుతాయని స్పష్టం చేశారు. ప్రొఫెసర్ వాయునందన్ గ్రామసభలు, వార్డు సభల ద్వారా ప్రజాసమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలను కనుక్కోవచ్చునన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి ఉత్సవం



జయంతి ఉత్సవంలో ప్రతినిధులు

అల్వాల్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త: అల్వాల్‌లో విశ్వకర్మ జయంతి ఉత్సవం ఘనంగా జరిగింది. సంఘం అధ్యక్షుడు ప్రభాకర్ చారి ఆద్వర్యంలో జరిగిన వేడుకలో పెద్ద సంఖ్యలో ప్రతినిధులు హాజరయ్యారు. యజ్ఞ మహోత్సవంతో పాటుగా అనేక సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. సూక్ష్మ చిత్ర కళాకారుడు ప్రదీప్‌ను విశ్వకర్మ విశ్వజ్ఞ సంక్షేమ సంఘం సన్మానించింది.

## నగరం ఎంతో అభివృద్ధి చెందింది



నందకిషోర్‌వ్యాస్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు ఉగ్గి శ్రీధర్ కురుమ

అఫ్జల్‌గంజ్, సెప్టెంబర్17ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత హైదరాబాద్ నగరం ఎంతో అభివృద్ధి చెందినట్లు గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్‌బిలాల్ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన యువకులు నందకిషోర్‌వ్యాస్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలను కప్పారు. దాదాపు 20సంవత్సరాలుగా కాంగ్రెస్‌పార్టీలో కొనసాగిన ఉగ్గిశ్రీధర్ కురుమతోపాటు టి.సతీష్‌గుప్త, ముఖేష్‌కురుమ, కృష్ణచారి, సోనులు బిఆర్ఎస్ కండువా కప్పారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి కెసిఆర్ అన్ని వర్గాల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. వృద్దులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు పెన్షన్లు అందచేస్తున్నట్లు తెలిపారు. రైతులకు రుణ మాఫీ, రైతుబంధు, దళిత బంధు, బిసి, మైనార్టీలకు లక్ష రూపాయల చొప్పున అందచేస్తున్నట్లు తెలిపారు.

## విమోచన దినోత్సవం నిర్వహించకుండా అధికారం పార్టీ రాజకీయం చేస్తున్నది



తెలంగాణ విమోచన సందర్బంగా జాతీయ జెండాను ఎగురవేస్తున్న బిజెపిస్టేట్ అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి, కార్యాలయ ఇన్‌చార్జ్ డి.గోపాల్‌జీ

గన్‌ఫౌండ్రి, సెప్టెంబర్ 17ప్రభాతవార్త: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికార పార్టీ అధికారంగా నిర్వహించకుండా రాజకీయం చేస్తున్నట్లు తెలంగాణ బిజెపి స్టేట్ అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని నాంపల్లిలోని స్టేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిజెపిస్టేట్ అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకుతెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించడంలేదని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఇంద్రసేనారెడ్డి, డి.గోపాల్‌జీ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో భాగస్వాముకావాలి : మేయర్ నీలారెడ్డి



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మేయర్ నీలారెడ్డి తదితరులు

నిజాంపేట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : భారత స్వచ్చత లీగ్ 2.0 సందర్భంగా నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీరామకుంట వద్ద నిజాంపేట స్వచ్ఛ్ ఫైటర్స్ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మేయర్ నీలారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరం వెలుపల చెత్తను తొలగించడానికి మాతో చేతులు కలిపి కలిసి రండి, పచ్చటి మన నగరాన్ని ప్లాస్టిక్ కవర్లు వాడకాన్ని నిషేదిస్తూ, రోడ్లపై చెత్తవేయకుండా తడిపొడి చెత్తను వేరు చేసి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరుతూ అవగాహన కల్పిస్తున్న స్వచ్ఛ్ ఫైటర్స్‌కు అభినందనలు తెలిపారు. కార్పొరేషన్ వాసులందరూ స్వచ్ఛ్‌ఫైటర్స్‌తో చేతులు కలిపి మన నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కమీషనర్ రామకృష్ణ, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, సంక్షేమసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నాయి.

## భారీ ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ నేత నాగులూరి సాయిబాబా

సికింద్రాబాద్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ తుక్కుగూడలో నిర్వహించిన విజయభేరి సభకు సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ప్రముఖ సంఘసేవకుడు నాగులూరి సాయిబాబా ఆధ్వర్యంలో నాయకులు, కార్యాకర్తలతో పెద్దయెత్తున తరలి వెళ్ళారు. విజయభేరి సభకు వెళ్ళడం కోసం భారీ ర్యాలీ నిర్వహించారు. వందలాధి మందితో బైక్‌ర్యాలీ నిర్వహించారు. పార్టీ జెండాలు చేతపట్టుకొని కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అంటు పెద్దయెత్తున నినాదాలు చేస్తూ ముందుకు కదిలారు. ఈ కార్యాక్రమంలో వందలాధి మంది కార్యకర్తలు, నేతలు పాల్గొన్నారు.

### అల్ఫా హోటల్‌ను సీజ్ చేసిన ఫుడ్ సెఫ్టీ అధికారులు

సికింద్రాబాద్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: సికింద్రాబాద్ అల్ఫా హోటల్‌ను ఫుడ్ సేఫ్టీ అధికారులు సీజ్ చేశారు. శుక్రవారం హోటల్‌లో మటన్ కీమా, రోటి తిన్న లోయర్ ట్యాంక్‌బండ్ వద్ద నివాసం ఉండే జమాలుద్దీన్ అస్వస్థతకు గురయ్యాడు. వాంతులు చేసుకున్నాడు. దీనిపై మేనేజర్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని బాధితుడు మార్కెట్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఈ ఫిర్యాదు మేరకు ఫుడ్ సేఫ్టీ అధికారులు హోటల్‌పై రైడ్ చేసి ఆదివారం ఉదయం సీజ్ చేశారు.

## సభకు భారీగా తరలివెళ్లిన కార్వాన్ కాంగ్రెస్ శ్రేణులు



మెహిదీపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయభేరి సభకు ఆదివారం. కార్వాన్ నియోజకవర్గ ఏ-బ్లాక్ అధ్యక్షులు కూరాకుల కృష్ణ ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా లంగర్ హౌస్‌లో కూరాకుల కృష్ణ మాట్లాడుతూ..బడుగు, బలహీన వర్గీల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీకి రుణపడి ఉండాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. తరలివెళ్లిన వారిలో కార్వాన్ నియోజకవర్గ బి-బ్లాక్ అధ్యక్షులు చంటిబాబు నాయకులు ముంగి రఘు పాల్‌రెడ్డి, చంద్రశేఖర్, అబ్దుల్ అహ్మద్, గిరి, వినోద్‌సింగ్, రామ్‌కుమార్, ప్రేమ్‌కిషోర్, సంతోష్‌గౌడ్, మునిబేగం, వనజ, గోవర్ధన్‌రెడ్డి, మహ్మద్ అబ్దుల్ బాజిద్, బాబురావు, వంశీ, కిషోర్, రోహిత్, లడ్డూ, బాబులాల్, రఘు, శ్రీను, ప్రవీణ్, సుజాత, లక్ష్మి కార్యకర్తలు ఉన్నారు.

## నిజాం సర్కార్‌ను చేసినట్టు మోదీ సర్కార్‌ను నేలమట్టం చేయాలి

**ఆప్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ సుధాకర్ ప్రజలకు పిలుపు**



ఆప్ కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న డాక్టర్ దిడ్డి సుధాకర్

సైఫాబాద్, సెప్టెంబరు 17 ప్రభావార్త:నాడు నిజాం సర్కార్‌ను నెలమట్టం చేసినట్లుగానే నేటి ఫాసిస్టు నరేంద్రమోదీ సర్కార్‌ను కూడా నెల మట్టం చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ పిలుపునిచ్చారు. నిజాం సర్కార్, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు వీరోచితంగా పోరాడినట్లుగా నేడు ఆర్ఎస్ఎస్, బిజెపి అరాచాకాలకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడాల్సిన అవసరం ఉందని చెప్పారు. భారతదేశంలో హైదరాబాద్ రాష్ట్రం విలీన దినోత్సవాన్ని పురస్కరిం చుకుని ఆదివారం ఆప్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా బానిస సంకెళ్ళ విముక్తి లక్ష్యంగా నాడు తెలంగాణ వ్యాప్తంగా సామాన్య ప్రజలు ముందుండి పోరాడారని గుర్తు చేశారు. భూమి, భుక్తి, విముక్తి కోసం మట్టి మనుషులు చేసిన ప్రతిఘటన నిజాం నిరంకుశ పాలన అంతానికి దారితీసిందని, నిజాం రాజు నియంతృత్వంతోపాటు మత మౌఢ్యం, ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్ కోర్ కమిటి సభ్యుడు బుర్ర రాముగౌడ్, ఎండి మజీద్, డా.హరిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సుభాష్‌నగర్‌లో సురేష్‌రెడ్డి పాదయాత్ర

జీడిమెట్ల, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని లాస్ట్‌బస్టాప్ కాలనీలో మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి ఆదివారం పాదయాత్ర నిర్వహించారు. కాలనీలోని ప్రతిగల్లీని తిరుగుతూ స్థానికులు ఎదుర్కోంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూగర్భడ్రైనేజీ సమస్యతో పాటు వీధి దీపాలు సరిగా పనిచేయడం లేదని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన సురేష్‌రెడ్డి భూగర్భడ్రైనేజీ త్వరంలో పూర్తి చేయిస్తామని, వీధిదీపాలను వెంటనే ఏర్పాటు చేయాలని సంబందితశాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## 5వ వార్డు వాల్మీకి నగర్‌లో జాతీయజెండా ఆవిష్కరణ



కంటోన్మెంట్ 5వ వార్డు వాల్మీకి నగర్ తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బిజెపి నాయకురాలు సుస్మిత

అడ్డగుట్ట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: తెలంగాణ విమోచన వేడుకలను పురస్కరిం చుకొని ఆదివారం కంటోన్మెంట్ 5వ వార్డులోని వాల్మీకి నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన వేడుకలకు బిఆర్ఎస్ నాయకురాలు డాక్టర్ పి.సుస్మిత శంకర్ రావ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని వాల్మీకి నగర్‌లో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను బిజెపి నాయకురాలు సుస్మిత ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శామల సత్తిరెడ్డి, 5వ వార్డు బిజెపి అధ్యక్షుడు అజయ్ యాదవ్, బిజెపి నాయకులు బాణాల శ్రీనివాసస్ రెడ్డి, మహేశ్, శివక్రిష్ణ, అశోక్, అనీల్, చరణ్ నిరంజన్, రాజేశ్, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు : బీఎల్ఆర్



బీఆర్ఎస్ అభ్యర్థి బీఎల్ఆర్ సమక్షంలో పార్టీలో చేరిన యువకులు

నాచారం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : బీఆర్ఎస్ ప్రభుత్వం చేసే సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు పార్టీలో చేరుతున్నారని ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. నాచారం సీనియర్ నాయకులు సాయిజన్ శేఖర్ ఆద్వర్యంలో నాచారంకు చెందిన పలువురు అంబేద్కర్ నగర్ యువకులు బీఎల్ఆర్ సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సదంర్భంగా యువకులకు బీఎల్ఆర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి అభినందించారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పార్టీలోకి చేరిన వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు. రెండు నెలల పాటు పార్టీకోసం పనిచేయాలని అప్పుడు గెలిచిన తరువాత ఐదు సంవత్సరాల పాటు మీ తో పాటు ప్రజలకు సేవ చేస్తానని హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యం రెడ్డి, సాయిజన్ శేఖర్, మల్లేష్ యాదవ్, భూపాల్ రెడ్డి, అంజి కొరపాక, దాసిరి కర్ణ, నర్సింగరావు, హరి, కట్ట బుచ్చన్న, చంద్రశేఖర్, సుగుణాకర్, తిరుమల్, శ్రీనివాస్‌తో పాటు పార్టీలో చేరిన వారిలో సందీప్, శ్రీరాం, ప్రశాంత్, రవికుమార్, హన్మంతు, నరేష్ తో పాటు వంద మంది పార్టీలో చేరారు.

## అమరులు కలలుగన్న తెలంగాణ నేటికీ రాలేదు

**టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా**

ధర్నాచౌక్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త: ఆనాటి తెలంగాణ అమరవీరులు కలలు గన్న నిజమైన తెలంగాణ నేటికీ రాలేదని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని హైదరాబాద్ నగర టీడీపీ కార్యాలయంలో తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరోజు తెలంగాణ విలీనం కోసం అమరులు పోరాడితే, నేటి పాలకులు నియంతలా పాలన సాగిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబ పాలన నుండి విముక్తి కావటమే నిజమైన తెలంగాణ ఏర్పాటుకు సంకేతమని అన్నారు. సామాజిక తెలంగాణ నిర్మాణం కోసం తెలుగుదేశం పార్టీ పనిచేస్తోందని, నాటి అమరవీరుల ఆశయాలతో తెలుగుదేశం సాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, నాయకులు పెద్దోజు రవీంద్రాచారి, శ్రీకాంత్ ముదిరాజ్, రామచంద్రగుప్తా, కిరణ్‌కుమార్, ప్రశాంత్‌యాదవ్, డి.చంద్రమోహన్, జోగిందర్‌సింగ్, యాదగిరి, అశోక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతి మహా గణపతి

**ఎమ్మెల్సీ ఎం.ఎస్.ప్రభాకర్‌రావు**

మెహిదీపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : మట్టి గణపతి మహాగణపతి అన్నారు తెలంగాణ ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ ఎం.ఎస్.ప్రభాకర్‌రావు. ప్రతి ఒక్కరు మట్టి గణపతులనే పూజించాలని కోరారు. ఆదివారం నాంపల్లి నియోజకవర్గాల భక్తులకు తన కార్యాలయంలో మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మట్టి గణపతులను పూజించాలన్నారు. పర్యావరణానికి కీడు చేసే రసాయనాలను వాడవద్దన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ సి.హెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్ నాయకులు సంజయ్‌కుమార్, లక్ష్మినారాయణ పార్టీ కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

### లోక్‌దళ్ పార్టీ కార్యాలయంలో సమైక్యతా దినోత్సవం

సైఫాబాద్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త: తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం లోకదళ్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ కార్యదర్శి పి.వెంకటరాజేశ్వర్‌రావు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఎందరో మహానుభావులు పోరాటాలు చేశారని, ప్రాణాలను సైతం లేక్కచేయకుండా ఉద్యమించారని, వారి త్యాగాలు మరువలేనివని కొనియాడారు. నిజాం నవాబు, రజాకార్ల అరాచకాలు, దాష్టికాలను తెలంగాణ ప్రజలు ఎన్నటికి మరిచిపోరారని, వారి నుంచి విముక్తి కలిగి భారతదేశంలో తెలంగాణ విలీనం కావడం శుభపరిణామన్నారు. ఈ తెలంగాణ రాష్ట్రాన్ని దుష్ట పాలకుల చేతుల్లోకి పోకుండా కాపాడుకుందామిని, బంగారు తెలంగాణ కల సాకారం చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజేష్, ఆంజనేయులు, స్వామి, మల్లేష్, సాయిలు పాల్గొన్నారు.

## పండుగలను గౌరవించుకుందాం

సైఫాబాద్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త: నాలుగు శతాబ్ధాలకుపైగా చరిత్ర కలిగిన హైదరాబాద్ నగరంలో శాంతి, సామరస్యం, సౌభ్రాతృత్వంతో కలిసి మేలసి విభిన్న మతాలు, జాతులు ప్రజల జీవిస్తున్నారని, భవిష్యత్తులో కూడా ఇదే సంస్కృతి, సంప్రదాయాలను పాటించాలని పీపుల్స్ అండ్ పీస్ కమిటి విజ్ఞప్తి చేసింది. ఇందులో భాగంగానే ఈ నెల 28వ తేదీన వినాయక నిమజ్జనం, 30వ తేదీన మిలాద్ నబి ఉత్సవాలు సందర్బంగా అన్ని మతాల ప్రజలు శాంతి, సామరస్యంతో కలిసి, మేలిసి ఉండాలని, ఏలాంటి అపోహలకు గురికావద్దని కమిటి చైర్మన్ సయ్యద్ ముక్తార్ హుస్సేన్, ఎపి మైనార్టి కమిషన్ మాజీ సభ్యుడు ఎం.ఎ.సిద్ధిఖి విజ్ఞప్తి చేశారు.

### కెసిఆర్ మాటలకు చేతలకు పొంతన లేదు

హైదరాబాద్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ గడ్డం మహాలక్ష్మీరామన్‌గౌడ్ ఆదివారం డివిజన్‌లోని విఠల్‌వాడిలోగల మెల్కోటి పార్కు వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో టిఆర్ఎస్ అధినేత కెసిఆర్ నిజాం, రజాకార్ల నిరంకుశ పాలనపై అవాకులు, చవాకులు పేలి దుమ్మెత్తి పోసి తెలంగాణ వచ్చిన తరువాత విమోచన దినాన్ని అధికారం పూర్వకంగా జరుపుతామని గొప్పలు చెప్పి తొమ్మిదిన్నర ఏళ్ళ పాలనలో విస్మరించారని ధ్వజమెత్తారు. ఎంఐఎంకు అడుగులకు మడగులు వత్తుతూ వత్తాసు పలుకుతున్నారని ఆమె నిశితంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామన్‌గౌడ్, నర్సింగ్‌గౌడ్, సుజాత, పూజ, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరానగర్‌లో విమోచన దినోత్సవం



తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఇందిరానగర్‌లో జాతీయ జెండాను ఎగురవేస్తున్న జూబ్లీహిల్స్ డివిజన్ బిజెపి అధ్యక్షులు కస్తూరి మహిపాల్‌రెడ్డి

ఫిల్మ్‌నగర్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవం సందర్భంగా జూబ్లీహిల్స్ డివిజన్ బిజెపి అధ్యక్షులు కస్తూరి మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఇందిరానగర్‌లో జాతీయ జెండా ఎగురవేయడం జరిగింది. అనంతరం సర్ధార్ వల్లభాయ్ పటేల్‌కి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా భారత దేశ ప్రధాని నరేంద్రమోడీ పుట్టిన రోజు సందర్భంగా సేవాయి సప్తహా వారోత్సవాల సందర్భంగా సినీ కార్మికులకు పండ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, డివిజన్ బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవిరాట్‌విశ్వకర్మ జయంతి



హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్

జీడిమెట్ల, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ఆయా ప్రాంతాల్లో ఆదివారం శ్రీవిరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. ఈసందర్భంగా విశ్వకర్మలు యజ్ఞాలు, హోమాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. వివిధ కాలనీలో జరిగిన హోమాల్లో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వం సృష్టికర్త శ్రీవిరాట్ విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రనిధులు, నాయకులు, పెద్దసంఖ్యలు విశ్వకర్మలు పాల్గొన్నారు.

### ప్రభుత్వ స్థలాన్ని రక్షించాలి: పాలబిందెల శ్రీనివాస్

నిజాంపేట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సర్వేనంబర్ 82లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించాలని సిపిఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ పేర్కోన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేనంబర్ 82లోని ప్రభుత్వ స్థలాన్ని గతంలో కొందరూ ఆక్రమించేందుకు యత్నించగా అధికారులకు ఫిర్యాదు చేయడంతో నాటి కమీషనర్ పార్కు స్థలాన్ని కేటాయిస్తూ బోర్డు ఏర్పాటు చేశారన్నారు. ఇటీవల కొందరూ వ్యక్తులు సదరు స్థలాన్ని కాజేసేందుకు కుట్రలు పన్ని ప్రైవేటు స్థలంగా పేర్కోంటూ బోర్డును ఏర్పాటు చేశారన్నారు.

## ఫిలింనగర్‌లో ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం



సర్ధార్ పటేల్ నగర్‌లో జాతీయ సమైక్యత దినోత్సవ పతకాన్ని ఆవిష్కరిస్తున్న మామిడి లక్ష్మీ నర్సింగ్‌రావు

ఫిల్మ్‌నగర్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా ఆదివారం ఫిలింనగర్‌లోని సర్ధార్ పటేల్ నగర్‌లో జూబ్లీహిల్స్ డివిజన్ మాజీ కార్పోరేటర్, ఫిలింనగర్ 18వ బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షులు మామిడి లక్ష్మీ నర్సింగ్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి, ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పటేల్ నగర్ బస్తీ నాయకులు దేరంగుల తిరుపతి, రాము, వెంకటేష్, ప్రకాష్, ఆశన్న, ఆంజనేయులు, జూబ్లీహిల్స్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు నగేష్ సాగర్, సుధకార్‌రెడ్డి, అబ్దుల్‌గని, సంపంగి, కిరణ్ ఒర్సు, శీను, గండికోట శంకర్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా జై తెలంగాణ, జై కెసిఆర్ అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు.

## గణేష్ ఉత్సవాలు భక్తిశ్రద్దలతో జరుపుకోవాలి

**కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ**



మండపాన్ని ప్రారంభిస్తున్న కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ

దుండిగల్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: దుండిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేటలోని సాయి బాలాజీ ఎన్‌క్లేవ్‌లో అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్దలతో నిర్వహించుకోవాలన్నారు. అధ్యాత్మిక కార్యక్రమాలకు తనవంతు సహాకారం ఎల్లప్పుడు ఉంటుందని పేర్కోన్నారు. కార్యక్రమం లో కౌన్సిలర్ శంకర్‌నాయక్, అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి

**తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ**

బేగంపేట సెప్టెంబరు 17,ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ తోనే బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమవు తుందని తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ అన్నారు.తెలంగాణా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం తుక్కుగూడ లో నిర్వహించే బహిరంగ సభకు బేగంపేట నుంచి కోట నీలిమ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు.ఈ సందర్భంగా బేగంపేట లో బహిరంగ సభకు బయలు దేరే ముందు కోట నీలిమ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని,పేదలను గొప్పగా చూడాలన్నదే పార్టీ లక్ష్యం అన్నారు.రాష్ట్రంలో సామాన్యులు బతకలేని పరిస్థితి ఉందని,సనత్‌నగర్ నియోజకవర్గం బేగంపేట నుంచి ఐదు బస్సులలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆమె ఆధ్వర్యంలో తుక్కు గూడ లో జరిగే కాంగ్రెస్ పార్టీ విజయ భేరి బహిరంగ సభకు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా ఆమె జెండా ఊపి ప్రారంభించారు.

## విజయభేరి సభకు భారీ తరళిన కాంగ్రెస్ శ్రేణులు



తుక్కుగూడలో జరిగిన విజయభేరీ సభకు నార్సింగి నుంచి తరళి వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

నార్సింగి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహేశ్వరంలోని తుక్కుగూడలో ఏర్పాటు చేసిన విజయభేరి సభకు గండిపేట మండలం నుంచి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలి వెళ్ళారు. మండల పార్టీ అధ్యక్షులు క్యాతం అశోక్ యాదవ్ నేతృత్వంలో పెద్ద ఎత్తున జన సమీకరణ చేసుకొని కార్లు, తుఫాన్‌లలో సభాస్థలికి చేరుకున్నారు. దారి పొడువున కాంగ్రెస్ జెండాలు పైకెత్తి జై కాంగ్రెస్... జైజై కాంగ్రెస్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అశోక్ యాదవ్ మాట్లాడుతూ ఆది నుంచి అణగారిన వర్గాలకు అండగా నిలుస్తున్నది కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనని తెలిపారు. కర్నాటక మాడల్‌గా తెలంగాణలో సైతం అన్ని సంక్షేమ పతకాలను అమలు చేసేందుకు అధినాయకత్వం ప్రణాలిక రూపొందించిందని, ఎన్ని జిమ్మిక్కులు చేసినా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలువడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గండయ్య ముదిరాజ్, వినోద్ కుమార్, రాము, వేణుగౌడ్, కిరణ్, శ్రావణ్ ఉన్నారు.

### ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



తార్నాక చౌరస్తాలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ మేయర్ బండకార్తిక చంద్రారెడ్డి

తార్నాక, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త: తెలంగాణ విమోచన దినోత్స వాన్ని పురస్కరిం చుకొని తార్నాక చౌరస్తాలో బీజేపీ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ మేయర్ బండ కార్తిక చంద్రారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోది భర్త్‌డే కేక్‌ను కట్ చేసి ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేశ్వర్ రెడ్డి, బండచంద్రారెడ్డి, పోచయ్య యాదవ్, నరసింహ్మా, శ్యామ్, కృష్ణ గౌడ్, అనిత, చరణ్, నరేష్, నరహరి, వీరన్న, కరుణాకర్, ముంళీ, శ్రీనుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## స్వాతంత్రం వెనుక అమరుల త్యాగం ఉంది

నిజాంపేట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతినగర్‌లోని ఏనుగులబొమ్మ చౌరస్తా వద్ద నైజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవ సమితి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సమితి అధ్యక్షులు ఎల్లా సుబ్బారెడ్డి జాతీయ పతకాన్ని ఆవిష్కరించి అమరులకు ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న అర్ధరాత్రి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. దేశం మూడు ముక్కలై వచ్చిన స్వాతంత్ర్యం వెనుక అనేక వీరుల త్యాగం ఉంది. అదే త్యాగం, రక్తతర్పణం హైదరాబాద్ సంస్థానంలోనూ ఉంది. అయినా అదే రాత్రి ఇక్కడ భానోధయం కాలేదు. అందుకు కారకులు మతోన్మాది, నియంత నిజాం, అతని అడుగులకు మడుగులొత్తే రక్తపిచాలు మజ్లిస్ ఇత్తేహాదుల్ ముస్లిమీన్ సంస్థ రజకార్లు అన్నారు. మహారాష్ట్రలోని 5జిల్లాలు, కర్ణాటకలోని మూడు జిల్లాలతో కలిపి నేటి తెలంగాణ అంతా నిజాం సంస్థానమే అన్నారు. కార్యక్రమంలో డా.ఎంఆర్ఎస్‌రాజు. సూర్యనారాయణ, కిషోర్, నరేంద్రచౌదరి, రామచంద్రనాయక్, సుమన్, సంతోష్, మోహన్‌రావు, పుచ్చలపల్లి అజయ్‌రెడ్డి, రమేశ్, కృష్ణారెడ్డి, వెంకటపతిరాజు, పరమేశ్, రంగరాజు, రామక్రిష్ణ, మంజుల, వినోద్‌నాయక్, భాస్కర్‌రెడ్డి, రాము, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సమైక్య వజ్రోత్సవాలు



నార్సింగి మున్సిపాలిటీ ఖానాపూర్‌లో జాతీయ సమైక్య వజ్రోత్సవాలను జరుపుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు

నార్సింగి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : గండిపేట్ మండలంలోని అన్ని ప్రాంతాలలో ఘనంగా జాతీయ సమైక్య వజ్రోత్సవ వేడుకలు జరిగాయి. హైదరాబాద్ సంస్థానంలోని ప్రజలకు 17.సెప్టెంబర్ 1948.న స్వాతంత్ర్యం రావడంతో అప్పట్లో వేలాది మంది ప్రజలు మువ్వన్నెల జెండాలు ఎగురవేసి సంబురాలు జరుపుకున్నారు. 76.వసంతాలు పూర్తయిన సందర్భంగా తెలంగాణ సర్కారు జాతీయ సమైక్య వజ్రోత్సవాలను జరుపుతుంది. ఇందులో భాగంగానే నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్‌లో బిఆర్ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు జై తెలంగాణ... జై జై తెలంగాణ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నర్సిహ్మా మాట్లాడుతూ, హైదరాబాద్ సంస్థానంకు రజాకార్ల రాక్షస పాలన నుంచి నాటి హోంమంత్రి సర్ధార్ వల్లాభాయ్ పటేల్ విముక్తి కల్పించారని నాయకులు పేర్కొన్నారు. 17.సెప్టెంబర్ రోజే తెలంగాణ వాసులకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందని, బానిస సంకెళ్ల నుంచి బయట పడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, బిఆర్ఎస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## చందన చెరువు వద్ద డస్ట్ బిన్‌లను ఏర్పాటు చేయండి: అధికారులకు సబితారెడ్డి ఆదేశం



చందన చెరువువద్ద సీడ్స్ గణేష్‌లను పంపిణీ చేస్తున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** సుందరీకరణ పూర్తి స్థాయిలో జరిగి ప్రజలకు చక్కని ఆహ్లాదాన్ని, ఉల్లాసాన్ని అందిస్తున్న మీర్‌పేట్ కార్పొరేషన్ లోని జిల్లెలగూడ చందనచెరువు ఆవరణలో డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేయాలని రాష్ట్ర మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆమె చెరువును సందర్శించి పరిసరాల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంక్రీట్ జంగిల్‌గా మారుతున్న ఈ ప్రాంతంలో ఒక విజన్‌తో చెరువు సుందరీకరణ చేశామనీ ఇక్కడ ప్రతి రోజూ వందలాది మందివచ్చి వాకింగ్,వ్యాయామం చేసుకోవడంతోపాటు చిన్నారులు, వృద్ధులు సేద తీరుతూ ఉపయోగించుకోవడం హర్షణీయమన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలనీ అక్కడక్కడా డస్ట్ బిన్‌లను ఏర్పాటు చేయాలని ఆమె కార్పొరేషన్ డిఇ గోపినాథ్‌ను ఆదేశించారు.

**సీడ్ గణేష్‌లను పంపిణీ చేసిన మంత్రి...** కాగా చందన చెరువు వద్ద 3వ డివిజన్ బిఆర్‌ఎస్‌ఇంఛార్జి సిరూర్ బాలరాజ్ ఆధ్వర్యంలో సీడ్ గణేష్ విగ్రహాలను మంత్రి పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణ నిమిత్తం రూపొందించిన సీడ్ గణేషులను ఉచితంగా పంపిణీ చేస్తున్న బాలరాజ్‌ను మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిఆర్‌ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి, దోమలపల్లి కుమార్, శివమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలు పూజించండి : శ్రీవాణి




మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ గీత తదితరులు

**ఉప్పల్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం బ్యాంక్ కాలనీలోని డివిజన్ వార్డు కార్యాలయంలో ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మట్టి వినాయక విగ్రహాలతోనే పర్యావరణం కలుషితం కాకుండా అరికట్టవచ్చని తెలిపారు. వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇ చందన, బిఆర్‌ఎస్ నేతలు కొండల్‌రెడ్డి, కె.జగన్, మహమూద్, బింగి శ్రీనివాస్, శ్రీనివాస్‌యాదవ్, రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి : కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్




మొబైల్ హెల్త్ క్యాంపును పరిశీలిస్తున్న కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ తదితరులు

**మల్కాజిగిరి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :** ఈస్ట్ ఆనంద్‌భాగ్‌డివిజన్ ప్రశాంత్ నగర్ కమ్యూనిటీ హాల్‌లో రాష్ట్ర ప్రభుత్వం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా సీనియర్ సిటిజన్స్‌కోసం ఏర్పాటు చేసిన మొబైల్ హెల్త్ క్యాంపును డివిజన్ కార్పొరేటర్ వై.ప్రేమ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొబైల్ హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్, స్టాఫ్ సరితా,నాయకులు డివిజన్ అధ్యక్షుడు సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

**వినాయక విగ్రహాల పంపిణీ...** ఆనంద్‌భాగ్ డివిజన్ ఆర్‌కేనగర్‌లో జిహెచ్ఎంసి అద్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను అధికార ప్రతినిధి జిఎన్‌వి సతిష్‌కుమార్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సంతోష్ రాందాస్, కన్నా, అజామ్, నరేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టు సంజసం కాదు : రవీంద్రాచారి



పూజలు నిర్వహిస్తున్న రవీంద్రచారి, విజయ్‌రాతి, అన్నపూర్ణ తదితరులు

**మలక్‌పేట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :** టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును అరెస్టు చేయడం సంజసం కాదని, అప్రజాస్వామికమని టిటిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దోజు రవీంద్రాచారి పేర్కొన్నారు. మలక్‌పేట నియోజకవర్గ టిడిపిఇంఛార్జి విజయ్‌రాతి ఆధ్వర్యంలో చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ మలక్‌పేట పంచముఖి ఆంజనేయస్వామి ఆలయంలో రవీంద్రచారి, రాష్ట్ర కార్యదర్శి అన్నపూర్ణ, నగర ప్రధాన కార్యదర్శి జోగేంద్రసింగ్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబును కక్షపూరిత వైఖరితో అరెస్టు చేయడం జరిగిందని ఆయనను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో రాహుల్‌గాంధి, శాంతి, లలిత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం : చెకొలేకార్



విజయభేరి సభకు ర్యాలీగా వెళుతున్న చెకొలేకార్ తదితరులు

**మలక్‌పేట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :** కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని మలక్‌పేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చెకొలేకార్ శ్రీనివాస్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తుక్కుగూడలో నిర్వహించిన విజయభేరి బహిరంగ సభకుకు చెకొలేకార్ ఆధ్వర్యంలో మలక్‌పేటనుండి వేలాదిగా నాయకులు, కార్యకర్తలో కలిసి ర్యాలీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ, రానున్నఎన్నికలలో రాష్ట్రంలో కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో యాదిలాల్, కృష్ణ, మహేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి: ఎమ్మెల్యే



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**సైదాబాద్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** రక్తదానం మనిషి ప్రాణాన్ని కాపాడుతుందని ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. లయన్స్‌క్లబ్ హైద్రాబాద్ సెంటీనాల్ డిస్ట్రిక్ట్ 320ఏ, భాగ్యనగర్ కాలనీ సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో భాగ్యనగర్ కాలనీ సంక్షేమ సంఘం భవనంలో ఆదివారం రక్తదానం శిబిరాన్ని మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావుతో కలసి ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రక్తదానం మహాదానమని, రక్తాన్ని ప్రయోగశాలలో తయారు చేయలేరు కాబట్టి రక్తం కావాలంటే దాతలు ముందుకు రావాలన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మామిడి జగన్నాథరెడ్డి, రాంచందర్. రమేష్‌గౌడ్, వేణు, శ్రీనివాస్‌రెడ్డి, జగన్నాథం, పడిగిమర్రి తిలక్‌రావు, ఉప్పల శ్రవణ్‌కుమార్ గుప్తా, నర్రె శ్రీనివాస్, ఇంద్రాజీ, పార్వతి, వెంకట్‌రెడ్డి, భాస్కర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలు



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కార్పోరేటర్ పన్నాల

**నాచారం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వార్డు కార్యాలయం వద్ద జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనా అధికారి రాజు గౌడ్ బీఆర్ఎస్ నాయకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విజయభేరి సభకు భారీగా కాంగ్రెస్ శ్రేణులు

**మన్సూరాబాద్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభకు ఎల్‌బినగర్ నియోజకవర్గం ఇంచార్జీ జక్కిడి ప్రభాకర్‌రెడ్డి ఆద్వర్యంలో పెద్దఎత్తున కాంగ్రెస్ శ్రేణులు బయలుదేరారు. ఈ సందర్భంగా ఎల్‌బినగర్‌లోని శ్రీకాంత్‌చారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జక్కిడి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియగాందీకి యావత్ రాష్ట్ర ప్రజలంతా అండగా ఉండాల్సి న అవసరం ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో బిజేపిని, రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించేది ముమ్మాటికి కాంగ్రెస్ అని ఆయన స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గజ్జి భాస్కర్‌యాదవ్, బుడ్డ సత్యనారాయణ, కళ్లెం నర్సింహారెడ్డి, మహేందర్, సుదాకర్, శ్రవన్, సంగీతరాణి, రత్నకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**మల్కాజిగిరి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :** మల్కాజిగిరి చౌరస్తాలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా మల్కాజ్‌గిరి సర్కిల్ అధ్యక్షుడు పిట్ల శ్రీనివాస్ జండా ఆవిష్కరణ చేసి అమర వీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై.ప్రేమ్‌కుమార్, రాముయాదవ్, ఉపేందర్, సంతోష్ రాందాస్, భాగ్యనంద్ రావు, డివిజన్ అధ్యక్షులు నర్సింగ్‌రావు, సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి కబ్జా చేస్తే కఠిన చర్యలు

**తుర్కయంజాల్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ స్థలంలో చేపట్టిన అక్రమ నిర్మాణాన్ని అబ్దుల్లాపూర్‌మెట్ మండల రెవెన్యూ అధికారులు కూల్చి వేసారు. తుర్కయంజాల్ రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ సర్వే నెంబర్ 399లోని స్థలంలో తన ప్లాటు ఉందంటూ ఓ వ్యక్తి ప్రహరీ పనులు చేపడుతున్నాడు. సుమారు రూ.50 లక్షల విలువ చేసే ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురవుతుండడంతో స్థానిక నాయకులు వెంటనే స్పందించి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. అబ్దుల్లాపూర్మెట్ మండల తహసీల్దారు రవీందర్‌దత్ ఆదేశాలతో సర్వేయర్ జ్యోతి, ఆర్ఐ భిక్షపతి అక్కడ సర్వే చేపట్టి, హద్దులు నిర్ధారించి అక్రమ నిర్మాణాన్ని జెసిబి సాయంతో కూల్చివేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ భూముని ఎవరైనా సరే కబ్జాకు గురి చేస్తే వారికి చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయన్నారు.

## వెంకటేశ్వర కాలనీలో గణేష్ మండపావిష్కరణ

**వనస్థలిపురం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :** వెంకటేశ్వర కాలనీలో గణేష్ మండపం ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి.ఎన్.రెడ్డి డివిజన్ బిఆర్‌ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి విచ్చేసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర కాలనీ ప్రెసిడెంట్ పి.కృష్ణ, జనరల్ సెక్రెటరీ లక్ష్మణచారి, వెంకటేశ్వరకాలనీ కమిటీ పెద్దలు, గాయత్రినగర్ ఫేస్- 4,1,2,3 కాలనీల అధ్యక్షులు మనోజ్, రాంబాబునాయక్, ఆవుల రమేష్, రాజుగౌడ్, భవాని ఎన్‌క్లేవ్ అధ్యక్షులు లోకసాని నర్సిరెడ్డి నాయకులు దయాకర్ ముదిరాజ్, చందునాయక్ కాలనీల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తాం

**కుషాయిగూడ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :** కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని బిఆర్‌ఎస్ ఉప్పల్ నియోజకవర్గ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని ఎల్లారెడ్డిగూడ గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా తమ కాలనీలో డ్రైనేజీ లేక ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఫలితం లేదని కాలనీవాసులు ఆయనను కలిసి సమస్యలను వివరించారు. ఒకే కాలనీలో రెండు వైపులా డ్రైనేజీ ఏర్పాటు చేసి మధ్యలో గల తమ కాలనీని విస్మరించారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మురళీధర్ ఆచార్యులు, కె కిరణ్ ఆచార్యులు, పోచయ్య, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎస్ సదన్, సైదాబాద్‌లో మట్టి విగ్రహాల పంపిణీ

**సైదాబాద్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** మట్టి గణనాథులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని యాకుత్‌పుర నియోజకవర్గం బిఆర్‌ఎస్ ఇంఛార్జి సామ సుందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ సామ స్వప్నలు అన్నారు. ఐఎస్ సదన్ చౌరస్తాలో మట్టి గణనాధుడి విగ్రహాలను వారు పంపిణీ చేశారు.

**సైదాబాద్‌లో...** సైదాబాద్ డివిజన్ ఎస్‌బిహెచ్-ఎ కాలనీ, ఎంవిఎస్‌ఆర్ కాలనీలలో కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, కెమికల్స్‌తో చేసిన గణపతి విగ్రహాలు పర్యావరణానికి హాని కలిగిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హన్మంతరెడ్డి, భక్తవత్సల, శ్రీధర్‌రెడ్డి, రవి, మోహన్ దేశ్‌పాండే, నీరజ తదితరులు పాల్గొన్నారు.

**బిఆర్‌ఎస్ ఆధ్వర్యంలో...** హైద్రాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొరుదు భూమేశ్వర్ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే మట్టి గణపతులను పూజించాలన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

**ఉప్పల్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** మట్టి గణపతిని పూజించడం ద్వారా పర్యావరణం కలుషితం కాకుండా అరికట్టవచ్చని ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ ఎం.రజితరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఉప్పల్ డివిజన్ వార్డు కార్యాలయంలో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను అందజేస్తున్నారని, పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలు మేలు చేస్తాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇ చందన, వార్డు ఆఫీసర్ బసంత్‌కుమార్, కాలనీ నేతలు చర్ల సుధాకర్‌రెడ్డి, జెట్ట సుధాకర్,వరలక్ష్మి, రవీందర్, నర్సింగ్, ప్రీతంరెడ్డి, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్‌రూమ్ ఎవరికి ఇచ్చారు: అందెల



ప్రచారంలో పాల్గొన్న శ్రీరాములుయాదవ్, ధీరజ్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** నియోజకవర్గ పరిధిలో డబల్ బెడ్‌రూమ్‌లు అర్హులైన వారికి ఇచ్చారాని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములుయాదవ్ ప్రశ్నించారు. ఆర్కేపురం డివిజన్‌లో కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు బీజేపీ కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్‌నగర్లో పాదయాత్ర చేస్తూ ముమ్మర ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరంలోని ముస్లింలకు ఇవ్వకుండా పాతబస్తీనుంచివచ్చిన ముస్లింలకు డబల్ బెడ్‌రూమ్‌లు కేటాయించడం ఎంత వరకు సమంజసమని నిలదీశారు. వచ్చే ఎన్నికలలో మహేశ్వరంలో బిజెపి జెండా ఎగరవేసి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గసభ్యులు ధీరజ్‌రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి పిట్ట ఉపేందర్‌రెడ్డి, ముంతా రాములు, సిద్దూముదిరాజ్ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలను ఏర్పాటు చేయాలి : కార్పొరేటర్ శాంతి శేఖర్



మట్టి విగ్రహాలను పంపిణి చేస్తున్న కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

**నాచారం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలను ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మట్టి విగ్రహాలను కార్పొరేటర్ శాంతిసాయిజన్ శేఖర్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు సాయిజన్ శేఖర్, మేకల ముత్యంరెడ్డి, ఎస్ఎఫ్ఏ శ్యామల, యాక మల్లేష్, సదానంద్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మధురా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు : రాగిడి లక్ష్మారెడ్డి



వైద్య శిబిరంలో పాల్గొన్న రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు

**రామంతాపూర్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** మధురా చారిటబుల్ ట్రస్ట్, కిమ్స్,సాధురామ్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంమతాపూర్ శ్రీనగర్ కాలనీలోని ఎస్వీ గ్రామర్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమానికి ట్రస్ట్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రామంతాపూర్ డివిజన్‌లోని అన్ని ప్రాంతాల ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా హుమన్ రైట్స్ అధ్యక్షుడు మల్లేష్, గజ్జుల రాజు, ప్రిన్సిపల్ వెంకటేశ్వర్‌రావు, వసుంధర, ఎం.డి.రఫీక్, నరసింహారెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, సందీప్, వంజరి సంతోష్, సల్మాన్‌బాలు, తదితరులు పాల్గొన్నారు.

## 'ఆపరేషన్ పోలో' తో రాష్ట్రానికి విముక్తి



జాతీయ జెండాను ఎగురవేస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి తదితరులు

**వనస్థలిపురం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :** తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఎన్జీవోస్‌కాలనీ రాజీవ్ గాంధీపార్క్‌లో నిర్వహించిన వేడుకలలో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి బి.యన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాటిభారత తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్‌పటేల్, జేఎన్ చౌదరి వంటి వ్యూహాత్మక ప్రతిభ కలిగిన వ్యక్తుల ఆధ్వర్యంలో జరిగిన ఆపరేషన్ పోలోతో నిజాం పాలననుండి విముక్తి లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్క్ అసోసియేషన్ సభ్యులు ఉపేందర్‌రెడ్డి, వేంకటేశ్వర్లు, రామ్‌నాథ్‌రెడ్డి, శ్రీ రాములు, యాదగిరి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ పోరాటంలో బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు ఎక్కడున్నాయి : సిపిఎం




ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు తదితరులు

**తుర్కయంజాల్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను పురస్కరించుకొని సిపిఎం తుర్కయంజాల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో తుర్కయంజాల్ అంబేద్కర్ చౌరస్తాలో సిపిఎం పార్టీ జెండాను ఆవిష్కరించి ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాయకులు జె.ఆశీర్వాదం అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు డి.కిషన్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం గురించి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17 చర్చనీయాంశంగా మారుతుందని ముఖ్యంగా బిజెపి ఆర్ఎస్ఎస్‌లు వక్రభాష్యాలు చెబుతూ చరిత్రను వక్రీకరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యం.సత్యనారాయణ, యం.జే ప్రకాష్‌కారత్, ఐ.భాస్కర్, కే.అరుణ్ కుమార్, బి.శంకరయ్య, కే.శారద, కే.పద్మ తదితరులు పాల్గొన్నారు.

**ఉమార్‌ఖాన్‌గూడలో...** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉమార్‌ఖాన్‌గూడ బిజెపి గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కౌన్సిలర్ ఫ్లోర్‌లీడర్ కరాడి శ్రీలతఅనిల్‌కుమార్ హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నల్ల బాల్‌రెడ్డి, తుల శంకరయ్య గౌడ్, లక్ష్మారెడ్డి మెడికల్, తుల సుధాకర్‌గౌడ్, బండారు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ




మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బేతి, సిఐ గోవిందరెడ్డి

**ఉప్పల్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, సిఐ ఆర్.గోవిందరెడ్డి, ట్రాఫిక్ సిఐ నాగుల అశోక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమలో వారు మాట్లాడుతూ వినాయకచవితి సందర్భంగా ప్రతిఒక్కరు మట్టి వినాయక విగ్రహాలు పూజించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలు ఎంతో ఉపయోగపడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డి.వెంకట్రాంరెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ వి.తిరుపతిరెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు పి.మహేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎ.వి.శ్రీధర్‌రావు, మాదిరాజు సురేష్,యాదగిరిగౌడ్, ఎం.అశోక్, జి.శేఖర్, శ్రవణ్, నరసింహారెడ్డి, శ్రీశైలం, రాజు, బిఆర్‌ఎస్ నేతలు వెంకటేశ్వరరెడ్డి, వేముల సంతోష్ రెడ్డి, పి.రమేష్,రాజు, అన్య వెంకటేష్, నాయబు వెంకటేష్, శ్రీకాంత్, సత్యపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మలు సమిష్టిగా కృషి చేయాలి : బిక్షపతి



విశ్వకర్మ యజ్ఞంలో పాల్గొన్న బిక్షపతి, వడ్లోజు జ్యోతిర్మయాచారి తదితరులు

**కుషాయిగూడ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :** విశ్వకర్మలంతా సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని కాప్రా విశ్వకర్మ ట్రస్ట్ చైర్మన్ కలకొండ బిక్షపతి చారి, చీఫ్ అడ్వైజర్ వడ్లోజు జ్యోతిర్మయా చారి లు పేర్కొన్నారు. విశ్వకర్మ భగవానుని జయంతిని పురస్కరించుకుని కాప్రా సర్కిల్ పరిధిలోని జై జవాన్ కాలనీలో నిర్మించిన విశ్వకర్మ ట్రస్ట్ భవనంలో విశ్వకర్మ ప్రత్యేక పూజలు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చీఫ్ అడ్వైజర్, సభ్యులు వడ్లజు జ్యోతిర్మయాచారి, స్థల దాత, గౌరవ చైర్మన్ మారోజు నరసింహ చారి, ప్రధాన కార్యదర్శి మహంకాళి నరసింహచారి, కోశాధికారి అందోజు రామాచారి, సభ్యులు కలకొండ మధు సూదనాచారి, చొల్లేటి రమణ,రాజు చారి, భాను ప్రకాష్, సాయి, గట్టోజు రాము తదితరులు పాల్గొన్నారు. వివిధ ప్రాంతాలలో నిర్వహించిన విశ్వకర్మ మహా యజ్ఞలు హోమాలు పూజలలో సైతం పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్యేపై విమర్శలు మానుకో వజీర్ : లింగాల



సమావేశంలో మాట్లాడుతున్న రాహుల్‌గౌడ్

**ఎల్.బి.నగర్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** సొంత ప్రయోజనాలకోసం పాకులాడే మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్‌గౌడ్ వల్ల ఒక్క కార్యకర్తకు ఉపయోగం లేదని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిపై విమర్శలు చేస్తే సహించేది లేదని కొత్తపేట డివిజన్ బిఆర్‌ఎస్ అధ్యక్షుడు లింగాల రాహుల్‌గౌడ్ హెచ్చరించారు. కొత్తపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి, బిఆర్‌ఎస్‌లో నాయకులు, కార్యకర్తలతో గొడవలు పెట్టుకుని తన మాట మీదే నమ్మకం లేని ప్రకాష్‌గౌడ్ కాంగ్రెస్ పార్టీలోకి మారుతూ తన అసలు రంగు బట్టబయలు చేసుకున్నాడని అన్నారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కబ్జాలు చేశారని అవినీతికి పాల్పడుతున్నాడని సిఎం కేసీఆర్ వత్తాసు పలుకుతున్నాడని ఆరోపించడం సరైంది కాదన్నారు. బిఆర్‌ఎస్ కోసం ఏనాడు పనిచేయని పార్టీ నాయకులపై విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు రాగిరి ఉదయ్‌గౌడ్, తాళ్ల శ్రీశైలంగౌడ్, విజయగౌడ్, ఇటుకల యాదగిరి, జోగు నగేష్ పాల్గొన్నారు.

## మట్టిగణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలి : ఎల్‌బినగర్ ఎసిపి జానకిరెడ్డి



మట్టిగణపతి విగ్రహాలు పంపిణీ చేస్తున్న ఎసిపి జానకిరెడ్డి

**సైదాబాద్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని ఎల్‌బినగర్ ఎసిపి జానకి రెడ్డి, కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం చైర్మన్ నల్ల రఘుమారెడ్డిలు అన్నారు. వైఆర్‌పి ఫౌండేషన్ అధినేత ఎలిపాల రవిప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన మట్టిగణనాథుల పంపిణీ కార్యక్రమానికి దేవాలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసశర్మతో కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వైఆర్‌పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 30 వేల మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కో ఆర్డినేటర్స్ ఎడ్ల వాసుదేవరెడ్డి, మొరిశెట్టి శ్రీనివాస్ గుప్తా, చకిలం శేషగిరిరావు, యశ్వంత్‌రెడ్డి, రఘువీర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, అనిల్, దేవాలయ ధర్మకర్తలు చీర తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభకు భారీగా కాంగ్రెస్ శ్రేణులు




పెద్దఅంబర్‌పేట నుంచి తరలివెళ్తున్న నాయకులు

**హయత్‌నగర్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** మహేశ్వరం మండలం తుక్కుగూడలో ఆదివారం సాయంత్రం జరిగిన కాంగ్రెస్ పార్టీ విజయభేరి బహిరంగ సభకు పార్టీ పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ సోనియా,రాహుల్, ప్రియాంకగాంధీల ఆధ్వర్యంలో తెలంగాణలో రేవంత్‌రెడ్డి సారథ్యంలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మల్‌రెడ్డి రంగారెడ్డి గెలుపు నల్లేరుమీద నడకేనన్నారు. బహిరంగ సభకు తరలివెళ్లిన వారిలో కౌన్సిలర్ పసుల రాజేందర్, నాయకులు దేవిడి వేణుగోపాల్‌రెడ్డి, కొండల్‌గౌడ్, సంజీవ తదితరులు పాల్గొన్నారు.